ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 28 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 41 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

భారత్‌ను వీడకుంటే మూడేళ్ల జైలు.. 3లక్షల ఫైన్



# నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)**

ఈనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారు. మన నడిగడ్డలో అసెంబ్లీలో నిలబడి చంద్రబాబు నాయుడు తెలంగాణ పదాన్ని నిషేధించారని తెలిపారు. అలాగే, నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కేసీఆర్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ. కశ్మీర్‌లో ఉగ్రవాదులు మన దేశ ప్రజలపై దాడి చేశారని, వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. . ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారని చెప్పారు. బీఆర్ఎస్ రజోత్సవ సభకు తరలివచ్చిన వారందరికీ వందనాలు తెలుపుతున్నానని అన్నారు..కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం మరొకటి ఉండదని కేసీఆర్ చెప్పారు. వలసవాదుల వల్ల నలిగిపోతున్న తన భూమికి విముక్తి కల్పించాలని భావించానని, తెలంగాణకు విముక్తి కలిగిచేందుకు ఒక్కడినే బయలుదేరానని తెలిపారు. అప్పట్లో తన గరించి కొందరు వెటకారంగా మాట్లాడారని అన్నారుఅనేక మంది బలిదానాలు, త్యాగాలతో తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. అందరూ ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణను తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. తెలంగాణను 1956లో బలవంతంగా ఆంధ్రతో జవహర్‌లాల్ నెహ్రూ కలిపారని అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణిచివేసిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైందని తెలిపారు

# కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి



## రేవంత్ ను కోరిన శాంతి చర్చల కమిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)**

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్ర అందజేశారుదీనిపై స్పందించిన సీఎంరేవంత్రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు. గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు,

# సీఎస్‌గా రామకృష్ణారావు

## ఈ ఏడాది ఆగస్టు వరకు పదవీ కాలం.. అనుభవం, సీనియారిటీకి పెద్దపీట



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఆగస్టు వరకు 4 నెలల పాటు ఆయన సీఎస్ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శాంతికుమారికి ఈ నెల 7 నాటికే 60 ఏళ్లు పూర్తయ్యాయి. అఖిల భారత సర్వీసు అధికారుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లు. అయితే రాజ్యాంగబద్ధమైన పదవులు మినహా అఖిల భారత

# డబుల్ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట!

## సెక్షన్ 22-బి ద్వారా సబ్‌రిజిస్ట్రార్లకు వీటిని అడ్డుకునే అధికారాలు
## రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సవరణలకు సిద్ధమైన సర్కారు
## రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించి, కేంద్రానికి..



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో డబుల్ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేయనున్నారు. రాబోయే రోజుల్లో ఒక వ్యక్తి ఒక ప్లాట్‌ను విక్రయించిన తర్వాత, అదే వ్యక్తి అదే ప్లాట్‌ను మరొకరికి విక్రయించడం కుదరదు. డబుల్ రిజిస్ట్రేషన్ మోసాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. 1908 నాటి రిజిస్ట్రేషన్ చట్టంలో సవరణలు చేయ డం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లను నియంత్రించాలని నిర్ణయించింది. అనధికారిక లేఅవుట్లు, ఓపెన్ ప్లాట్ల లో ఈ తరహా మోసాలు ఎక్కువగా జరుగుతుంటాయి. నకిలీ పత్రాల ద్వారా మోసపూరిత రిజిస్ట్రేషన్లకు పాల్పడే వ్యక్తుల వల్ల కొనుగోలుదారులు తీవ్రం గా నష్టపోతున్నారు. మోసపోయినట్లు తెలుసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలంటే కోర్టు ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

2

# కొడంగల్‌లో బొలెరో, కారు ఢీ.. భార్య, భర్త వారి కుమార్తె మృతి

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో బైక్‌ను ఢీ కొట్టిన కారు
## తీవ్ర గాయాలతో ఇద్దరు వ్యక్తుల దుర్మరణం



కొడంగల్/కొడంగల్ రూరల్/ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 27 దైవ దర్శనం చేసుకొని తిరిగొస్తుండగా కొడంగల్‌లో కారును బొలెరో ఢీ కొట్టిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బైక్‌ను కారు ఢీకొని ఓ బాలుడు, మరో యువకుడు చనిపోయారు. హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన రామారావు (51) ఆయన భార్య శ్రీలత (42) వారి చిన్న కుమార్తె శృతి ముగ్గురు కలిసి ఆదివారం కర్ణాటకలోని గాన్‌గాపూర్‌కు దైవ దర్శనం

# అంతరిక్ష రంగంలో దూసుకెళ్తున్నాం

## దేశంలో 325కు పైగా అంతరిక్ష స్టార్టప్‌లు..మన్‌కీ బాత్‌లో ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:

అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రపంచం మొత్తం మీద అతి తక్కువ ఖర్చుతో అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని తెలిపారు. ఆదివారం ఆయన మన్‌కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అంతరిక్ష స్టార్ట్‌పల రంగంలో యువత సరికొత్త మైలురాళ్లను చేరుకుంటున్నారన్నారు. దశాబ్దం కిందట దేశంలో ఒకే ఒక్క అంతరిక్ష స్టార్టప్ ఉండగా.. ఇప్పుడు వాటి సంఖ్య 325కి చేరిందని తెలిపారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం బాగా పెరిగిందన్నారు. రెండు రోజుల కింద మరణించిన ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్‌కు ప్రధాని నివాళులర్పించారు.



# సీఎస్‌గా రామకృష్ణారావు

సర్వీసులు, ఇతర ఉద్యోగుల జన్మదినాలు నెల మధ్యలో ఉంటే.. నెలాఖరున రిటైర్ అవుతుంటారు. ఈ క్రమంలో శాంతికుమారి కూడా ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు రామకృష్ణారావు సీఎసగా బాధ్యతలు స్వీకరిస్తారు. శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలో సీఎసగా నియమితులయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎసగా ఆమెనే కొనసాగించారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావు ప్రస్తుతం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 1990 బ్యాచ్‌లో శశాంక్ గోయల్, 1991 బ్యాచ్‌లో రామకృష్ణారావు, జయశ్‌రంజన్, సంజాయ్ జాజు ఉన్నారు. రాష్ట్ర కేడర్‌లో శశాంక్ గోయల్ సీనియర్ అయినప్పటికీ ఆయన్ను మొదటి నుంచీ అప్రాధాన్య పోస్టుల్లోనే కొనసాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యం లేని పోస్టులే ఇస్తూ వచ్చాయి. సంజాయ్ జాబు కేంద్ర సర్వీసుల్లో కొనసాగుతుండగా, జయశ్ రంజన్, రామకృష్ణారావుల్లో ఒకర్ని సీఎసగా చేయాలని సర్కారు భావించింది. అయితే మొదటి నుంచీ రామకృష్ణారావు వైపే సర్కారు మొగ్గుచూపుతోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి సంబంధించిన నిధులు రాబట్టడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు.

గురుకులంలో చదివి.. రాష్ట్ర సీఎసగా..

రామకృష్ణారావు 1965 ఆగస్టు 30న ఉమ్మడి ఏపీలోని అనంతపురంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వరంగల్‌లో రైల్వే శాఖలో పనిచేశారు. అనంతపురం జిల్లాలోని కొడిగెన్‌హళ్లి గురుకుల పాఠశాలలో 1980లో పదో తరగతి పూర్తి చేసిన రామకృష్ణారావు.. కాన్పూర్ ఐఐటీలో ఇంజనీరింగ్ చేశారు. ఢిల్లీ ఐఐటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్, గుంటూరు జిల్లాల కలెక్టర్‌గా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఉద్యోగుల విభజనలో కీలక పాత్ర పోషించారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. బీఆర్ఎస్ హయాంలో 2016 ఫిబ్రవరి 2న ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థిక శాఖను కూడా ఆయన వద్దనే ఉంచుతూ సర్కారు మరో జీవో జారీ చేసింది. మొత్తం 14 రాష్ట్ర బడ్జెట్‌లను (ఓటాన్ అకౌంట్‌తో కలిపి) ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కింది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణారావును సీఎసగా నియమించనుందని మార్చి 18నే 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది.

# డబుల్ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట!

ఒకసారి రిజిస్ట్రేషన్ జరిగాక.. దాన్ని రద్దు చేసే అధికారం సబ్‌రిజిస్ట్రార్‌కు ఉండదు. ఈ క్రమంలో డబుల్ రిజిస్ట్రేషన్లను నిలువరించే అధికారాలను సబ్ రిజిస్ట్రార్లకు కట్టబెట్టేలా సెక్షన్ 22-బి అమల్లోకి తీసుకొచ్చేందుకు సర్కారు సిద్ధమైంది.

ఏటా 60 వరకు డబుల్ రిజిస్ట్రేషన్లు

రాష్ట్రంలో 2024 లెక్కల ప్రకారం 1.53 లక్షల దస్తావేజులు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ఓపెన్ ప్లాట్ల అమ్మకాల విషయంలో డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఇటీవల కాలంలో రెరా అథారిటీకి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డబ్బు చెల్లించిన కొనుగోలుదారుకు దక్కాల్సిన ప్లాట్‌ను మరో వ్యక్తికి కూడా రిజిస్ట్రేషన్ చేసిన ఉదంతాలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. డబ్బులు చెల్లించి మోసపోయిన వారు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో కొనుగోలుదారుల హక్కులకు మరింత భద్రత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చట్టంలో సవరణలకు ప్రతిపాదించింది. సెక్షన్ 22-బి ద్వారా ప్రతి సబ్ రిజిస్ట్రార్ ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు ముందు తప్పనిసరిగా ఈసీని పరిశీలించడం ద్వారా అప్పటికే ఒక వ్యక్తికి విక్రయించిన ప్లాట్ మరో వ్యక్తికి విక్రయించకుండా అడ్డుకునే అధికారం కల్పిస్తున్నారు. ఒకవేళ నకిలీ పత్రాలతో మోసపూరిత రిజిస్ట్రేషన్‌కు పాల్పడితే ఈ చట్ట సవరణ ద్వారా దాన్ని రద్దు చేసే అధికారాన్ని కూడా సబ్ రిజిస్ట్రార్లకు కల్పిస్తారు. ఇప్పటికే రెండు దశాబ్దాల క్రితం 22 ఏ సెక్షన్ ద్వారా ప్రభుత్వ భూములను రక్షించేందుకు రిజిస్ట్రేషన్లు జరగకుండా అడ్డుకట్ట వేసిన రిజిస్ట్రేషన్ శాఖ.. 22-బి ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లను నిలువరించేందుకు సన్నద్ధమవుతోంది. చట్టంలో సవరణలు చేసి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించనున్నారు. తర్వాత అనుమతి కోసం కేంద్రానికి పంపనున్నారు. కేంద్ర హోం, న్యాయ శాఖల పరిశీలన అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో సవరణలకు చట్టబద్ధత రానుంది. 2021లో తమిళనాడు ప్రభు త్వం డబుల్ రిజిస్ట్రేషన్లను అడ్డుకునే అధికారాలను సబ్ రిజిస్ట్రార్లకు కట్టబెట్టగా, 2023లో ఏపీ ప్రభుత్వం ఇలాంటి అధికారాలనే కల్పించింది.

ఇతరత్రా మోసాలకు పాల్పడితే..

ఒకరికి బదులు మరో వ్యక్తి వచ్చి రిజిస్ట్రేషన్ చేయ డం, రికార్డుల్లో రాసిన సర్వే నంబరు ఒకటి ఉంటే.. భౌతికంగా భూమి వేరే చోట చూపడం, తల్లిదండ్రులు ఎప్పుడో విక్రయించిన తర్వాత వారసులు అడ్డం తిరగడం, హద్దులు మార్చి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు.. ఇలా పలు రకాల మోసాలతో నిత్యం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏదో ఒకచోట వివాదాలు తలెత్తుతుంటాయి. ప్రస్తుతానికి డబుల్ రిజిస్ట్రేషన్లను కట్టడి చేయాలని భావిస్తున్న ప్రభుత్వం.. దశల వారీగా అన్ని రకాల మోసాలను అరికట్టేలా చట్టాన్ని బలోపేతం చేయనున్నట్లు ఓ అధికారి తెలిపారు.

## కొడంగల్‌లో బొలెరో, కారు ఢీ.. భార్య, భర్త వారి కుమార్తె మృతి

కోసం కారులో వెళ్లారు. దైవ దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగొస్తున్న క్రమంలో కొడంగల్ మండలంలోని ఐనన్‌పల్లి గేటు సమీపంలో వీరి కారును ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీలత అక్కడికక్కడే మృతి చెందగా రామారావు, శృతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా, స్వల్ప గాయాలతో బయట పడిన బొలెరో డ్రైవర్.. ప్రమాదం అనంతరం ఘటనా స్థలి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్- బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై మలుపుల దగ్గర సూచిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇద్దరు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామ శివారులో కారు బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఓ బాలుడు, మరో యువకుడు మృతి చెందారు. ఏపీలోని ప్రకాశం జిల్లా మైనంపాడు గ్రామానికి చెందిన తన్నీరు శివ దంపతులు హైదరాబాద్‌లో పనులు చేస్తూ జీవిస్తున్నారు. వారి చిన్న కుమారుడు మహేశ్‌బాబు ఏపీలోని పొదిలిలో సంక్షేమ వసతిగృహంలో ఉంటూ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల పరీక్షలు ముగియడంతో అతనికి పరిచయం ఉన్న సంటరుపాడు గ్రామానికి చెందిన దినసరి కూలీ కుంచెర్ల మధుతో కలిసి పది రోజుల కిందట ఎల్లారెడ్డిపేటలోని బంధువుల ఇంటికి వచ్చాడు. ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై సిరిసిల్ల వైపు వెళుతున్న క్రమంలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో మహేశ్‌బాబు (16), మధు (34) అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చొరబాటుదారులను పట్టేదెలా?

### అక్రమార్కులతో ఎస్‌బీ పోలీసులకు ఇబ్బందులు
### విదేశాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో తిష్ట
### స్థానిక నేతల అండతో ఆధార్, ఓటర్ ఐడీలు
### వాటి ఆధారంగా సులభంగా పాస్ పోర్టులు

హైదరాబాద్ : భారతీయులుగా గుర్తింపు పొందడానికి ఏం కావాలి..? ఆధార్, ఓటర్ ఐడీ ఉంటే చాలు. వాటిని ఆధారంగా చూపి డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ సహా ఇతర అన్ని ప్రభుత్వ గుర్తింపు కార్డులను పొందవచ్చు. విదేశీ చొరబాటుదారులు ఇక్కడే తెలివి ప్రదర్శిస్తున్నారు. అడ్డదారిలో ఆధార్, ఓటర్ కార్డులను పొంది స్థానికులుగా చెలామణి అవుతున్నారు. ప్రభుత్వ పథకాలను పొందడంతో పాటు పాస్‌పోర్టులూ సంపాదిస్తున్నారు. ఇలాంటి అక్రమార్కులను గుర్తించడం పోలీసులకు కష్టంగా ఉంటోంది. ప్రధాన గుర్తింపు కార్డులు ఉండటం, స్థానికుల నుంచి ఎలాంటి నెగిటివ్ రిపోర్టు రాకపోవడంతో పోలీసుల క్లీన్ చిట్ ఇచ్చే పరిస్థితులు నెలకొంటున్నాయి. అక్రమంగా భారత్‌కు వలస వచ్చి.. హైదరాబాద్‌లో ఉంటు న్న వారిలో ఎక్కువ మంది పాతనగరంతో పాటు పలు ప్రాంతాల్లో స్థిరపడుతున్నారు. వారంతా ఇతర రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వలస వచ్చినట్లు నమ్మించి స్థానికులతో మంచి సంబంధాలు కలిగి ఉంటూ జీవనోపాధి పొందుతున్నారు. స్థానిక నేతల సహకారంతో అడ్డదారిలో ఆధార్, ఓటర్ కార్డులు పొందుతున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు అలవాటుపడిన నాయకులు నకిలీ పత్రాలను సమర్పించి వేలాది మందిని కొత్త ఓటర్లుగా నమోదు చేస్తున్నారు.

మచ్చుకు కొన్ని ఘటనలు..

నగరంలో ఉంటున్న భార్య, కొడుకును చూడటానికి పాకిస్థాన్ నుంచి అక్రమ మార్గంలో ఇండియాకు చేరుకొని హైదరాబాద్‌లో అత్తారింట్లో తలదాచుకున్న మహ్మద్ ఫయాజ్‌ను 2023లో బహదూర్‌పుర పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని హైదరాబాద్ వాసిగా గుర్తించడానికి ఫయాజ్ అత్తామామలు కొంతమంది మధ్యవర్తుల సహకారంతో బర్త్ సర్టిఫికెట్ సంపాదించారు. ఆ తర్వాత ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేశారు. అది ప్రాసెసలో ఉండగానే ఫయాజ్ పోలీసులకు చిక్కాడు. నాలుగు రోజుల క్రితం సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కిన మహ్మద్ హసీబుల్ అలియాస్ జోవన్ చౌదరి(25), రోమన్ సాహ అలియాస్ రహన్(21)లను విచారించినప్పుడు విస్తుపోయే విషయాలు వెలుగులోకి




వచ్చాయి. ఇద్దరు అక్రమార్కులు నాలుగేళ్ల క్రితం రూ. 25వేలు చెల్లించి బంగ్లాదేశ్‌లోని ఢాకా నుంచి అక్రమమార్గంలో ఇండియాలోకి ప్రవేశించారు. మూడేళ్లకు పైగా కోల్‌కతాలోని సౌత్‌హారాలో ఉన్నారు. హసీబుల్ ఫేస్‌బుక్‌లో పరిచయం అయిన హైదరాబాద్ మలక్‌పేకు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పది నెలల క్రితం హైదరాబాద్‌కు మకాం మార్చి స్విగ్గీ, జోమాటోలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. స్థానిక నేతల సహకారంతో బర్త్ సర్టిఫికెట్ సంపాదించి ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు బంగ్లాదేశీయులను అరెస్టు చేశారు. అక్రమ వలసదారులుగా వచ్చి నగరంలో తిష్టవేసిన మయన్మార్‌కు చెందిన సుమారు 70 వేల కుటుంబాల్లో ఇప్పటికే వేలాది మంది ఓటర్ కార్డులు, ఆధార్‌లు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి.

పోలీసు పరిశీలనలో బయటపడని అక్రమార్కులు..

పాస్‌పోర్టు వెరిఫికేషన్‌కు అవసరమైన ఆధార్, ఓటర్, పాన్‌కార్డులను అభ్యర్థి సిద్ధం చేసుకుని పోలీసులకు చూపిస్తాడు. స్థానికులు పాజిటివ్ రిపోర్టు ఇవ్వడంతో ఎస్‌బీ అధికారులు పాస్‌పోర్టుకు క్లియరెన్స్ ఇస్తున్నారు. కొంతకాలం తర్వాత ఆ వ్యక్తి ఏదో నగరంలోనో, వేరే రాష్ట్రంలోనో నేరాలు చేసినప్పుడు, అక్రమ పాస్‌పోర్టు సైతం పొందినట్లు వెలుగులోకి వస్తుంది. దీంతో క్షేత్రస్థాయి విచారణలో అధికారులు నిర్లక్ష్యం చేశారని వారిపై చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ

### భారత్ సమ్మిట్ సక్సెస్ అంటూ సీఎం ట్వీట్
### వంద దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు
### వందలాది ఆలోచనలు.. లక్ష్యం ఒక్కటే
### ప్రజాస్వామ్యాన్ని ప్రాణం పోయడం
### ప్రజల హక్కులలో సమానత్వం చాటడం
### ఆసక్తికర ట్వీట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,: హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరిగిన 'భారత్ సమ్మిట్ 2025' సక్సెస్ అయ్యింది. దాదాపు వంద దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంపై సీఎం రేవంత్ రెడ్డి తన ఎక్స్ అకౌంట్‌లో ఆసక్తికర వీడియోను ఆదివారం షేర్ చేశారు. 'తెలంగాణ వేదికగా వందకు పైగా దేశాలు వందల ఆలోచనల సంఘర్షణలు.. లక్ష్యం ఒక్కటే ప్రపంచ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయడం. ప్రజల హక్కులలో సమానత్వాన్ని చాటడం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిశానిర్దేశంలో అభివృద్ధిలోనే కాదు ప్రజాస్వామ్య పునరుజ్జీవనంలో సైతం ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ' అని సీఎం పేర్కొన్నారు. సంక్షోభాలను ఎదుర్కొందాం..ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాల పరిష్కారానికి ఏకమవుతామని సీఎం రేవంత్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలను మరింత సమర్థంగా తీర్చిదిద్దుతామని 'భారత్ సమ్మిట్'లో తీర్మానం చేశారు. ఉగ్రవాదాన్ని, దానికి మద్దతు ఇచ్చే దేశాల వైఖరిని భారత్ సమ్మిట్ ఖండించిందని పేర్కొన్నారు.



# కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

సూచనలు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారుసిఎం ను కలిసిన శాంతి చర్చల కమిటీ లో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారుముఖ్యమంత్రి ని కోరారు శాంతి చర్చల కమిటీ నేతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు .

## భారత్‌ను వీడకుంటే మూడేళ్ల జైలు.. 3లక్షల ఫైన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: విధించిన గడువులోగా భారత్‌ను విడిచి తిరిగి వెళ్లకుంటే కఠిన చర్యలు ఉంటాయని పాకిస్థానీలను కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ ఆదేశాలు పాటించకుంటే మూడేళ్ల జైలు శిక్షగానీ రూ.3 లక్షల జరిమానాగానీ విధిస్తామని తెలిపింది. లేదంటే రెండు శిక్షలూ విధించే అవకాశం ఉందని తెలిపింది. మెడికల్ వీసాలు ఉన్నవారు మంగళవారంలోగా వెళ్లిపోవాలని ఆదేశించింది. వీసా ఆన్ అరైవల్, బిజినెస్, జర్నలిస్టు వంటి 12 రకాల వీసాలపై వచ్చినవారు ఆదివారం నాటికి, సార్క్ వీసాలు ఉన్నవారు శనివారం నాటికే దేశాన్ని విడిచిపెట్టి వెళ్లాలని ఇంతకుముందే సూచించింది. 'లీవ్ ఇండియా' పేరుతో నోటీసులు పంపించింది.

## అంతరిక్ష రంగంలో దూసుకెళ్తున్నాం

ఆయన మృతితో దేశం గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందన్నారు. సైన్స్, విద్య, అంతరిక్ష కార్యక్రమాల్లో దేశం అత్యున్నత శిఖరాలకు చేరుకోవడంలో ఆయన భాగస్వామ్యం ఎనలేనిదని.. కస్తూర్తి రంగన్ సేవలను దేశం ఎన్నటికీ మరువలేదని చెప్పారు. సరిగ్గా 50 ఏళ్ల కిందట ఏప్రిల్‌లోనే ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించామని.. ఐదు దశాబ్దాల ప్రయాణంలో అంతరిక్ష రంగంలో దేశం ఎంత అభివృద్ధి చెందిందో చూస్తున్నామని తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అభివృద్ధి చేసిన సాచెట్ యాప్ గురించి వివరిస్తూ... తుఫాన్లు, వరదలు, కొండచరియలు విరిగిపడడం, సునామీ, కార్చిచ్చులు, హిమపాతం, ఈదురుగాలులు వంటి ప్రకృతి విపత్తులపై ప్రజలను ముందుగానే హెచ్చరించేందుకు సాచెట్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు..

## 22 గంటలు ట్రెక్కింగ్ చేసొచ్చి ఘాతుకం

### కొండలు, గుట్టల్లో నడిచివచ్చి
### పర్యాటకులను చంపిన ఉగ్రవాదులు



పహల్గాం, ఏప్రిల్ 27: పహల్గాం దాడిపై జరుగుతున్న దర్యాప్తులో కీలక విషయాలు బయటికొస్తున్నాయి. ఉగ్రవాదులు పహల్గాం చేరుకునేందుకు 20 నుంచి 22 గంటలపాటు ట్రెక్కింగ్ చేసినట్టు సమాచారం. ఉగ్రవాదులు తమ ప్రణాళికను అమలు చేసేందుకు కోకెర్నాగ్ అడవి నుంచి బైరసన్ లోయ వరకు కాలినడకన వచ్చినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అంతేకాక, దాడి సమయంలో ఉగ్రవాదులు రెండు సెల్‌ఫోన్లు కూడా చోరీ చేసినట్టు తెలిసింది. ఇందులో ఒకటి స్థానికుడిది కాగా మరొకటి పర్యాటకునిది. ఇక, స్థానిక ఉగ్రవాది అదీల్ థోకర్, ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు మొత్తం నలుగురు ఈ దాడిలో పాల్గొన్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాదులు ఏకే47, ఎం4 ఎసాల్ట్ రైఫిల్‌లతో మారణహోమానికి పాల్పడినట్టు ఫోరెన్సిక్ విశ్లేషణలో తేలింది.

## విచారణకు రాలేను.. మరో తేదీ ఇవ్వండి

### ఈడీకి సినీ హీరో మహేశ్ బాబు లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 27: షూటింగ్‌లో బిజీగా ఉన్నందున సోమవారం విచారణకు రాలేనని సినీ హీరో మహేశ్‌బాబు ఈడీ అధికారులకు లేఖ పంపారు. ముందే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తాను సినిమా షూటింగ్‌లో ఉన్నానని.. విచారణకు మరో తేదీ ఇవ్వాలని కోరారు. మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సురానా గ్రూపు, సాయి సూర్య డెవలపర్స్ సంస్థలకు సంబంధించిన ప్రకటనల్లో మహేశ్ నటించారు.సాయి సూర్య డెవలపర్స్ ప్రకటనల్లో నటించినందుకు మహేశ్ బాబుకు రూ.5.9 కోట్లు పారితోషికం చెల్లించారు. అందులో రూ.2.5 కోట్లు నగదు రూపంలో ఇచ్చారు. ఇటీవల జరిగిన ఈడీ సోదాల్లో ఈ విషయం వెల్లడికావడంతో మహేశ్‌బాబు 28న విచారణకు రావాలని ఈడీ నోటీసు జారీ చేసింది.

## స్మితా సభర్వాల్‌పై వేటు..

**హైదరాబాద్, ఏప్రిల్ 27**

సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసభర్వాల్‌పై వేటు పడింది. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా.. మిస్ వరల్డ్ పోటీలకు సన్నాహాలు చేస్తున్న ఆమెను ప్రభుత్వం పాత స్థానానికి బదిలీ చేసింది. ఆర్థిక సంఘం(ఫైనాన్స్ కమిషన్) సభ్య కార్యదర్శిగా నియమించింది. ఆదివారం ప్రభుత్వం భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఆమె సర్కారుకు వ్యతిరేకంగా పోస్టు చేయడం ఇటీవల చర్చనీయాంశమైన విషయం తెలిసిందే..! దీనిపై వివరణ ఇవ్వాలంటూ గచ్చిబౌలి పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. అప్పటి నుంచే స్మిత బదిలీ తప్పనిసరి అనే ప్రచారం జరిగింది. తాజా నిర్ణయంతో సర్కారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీల బాధ్యత నుంచి ఆమెను తప్పించినట్లయింది. కాగా.. సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్‌రంజన్‌కు తాజా బదిలీల్లో పరిశ్రమల శాఖలో మరింత కీలకమైన బాధ్యతలను అప్పగించారు.ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా 'పరిశ్రమల పెట్టుబడుల సెల్'ను ఏర్పాటు చేసి, జయేశ్ రంజన్‌ను సీఈవోగా నియమించారు. దీంతోపాటు.. స్మిత సభర్వాల్ ఇప్పటి వరకు పర్యవేక్షించిన పర్యాటక శాఖ అదనపు బాధ్యతలను కూడా జయేశ్‌రంజన్‌కు అప్పగించారు. అంటే.. ప్రపంచ సుందరి పోటీలను ఆయనే పర్యవేక్షిస్తారు. పురపాలక పాలన, పట్టణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా ఉన్న దానకిశోర్ కార్మికశాఖకు బదిలీ అవ్వగా.. ఆ స్థానంలో ఉన్న సంజయ్‌కుమార్‌ను పరిశ్రమలు, వాణిజ్యశాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించారు. గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శిగా కూడా దానకిశోర్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు.

# సుల్తానాబాద్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 42 యేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 27, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1982 – 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లె గ్రామ శివారులోని విజయ గార్డెన్స్ లో వైభవోపేతంగా జరిగింది. అప్పటి గురువులు శ్రీ కె.సాంబయ్య, శ్రీ బీ .రఘు, శ్రీ బి. రామచంద్ర రెడ్డి, శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు లు ముఖ్యఅతిథిలు గా హాజరై ఆశీస్సులు అందజేశారు. అన్ని బంధాల కంటే స్నేహబంధం మే గొప్పదని అన్నారు. ప్రస్తుతం వైజ్ఞానికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ. మానవ సంబంధాల మనుగడ ప్రమాదం అంచున పయనిస్తోందన్నారు. మానవ సంబంధాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని గురువులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ కడారి అశోక్ రావు, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మిన్హాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి టీ,కే. శ్రీనివాస్, కోశాధికారి పురం హరికిషన్, ఉపాధ్యక్షులు రమాదేవి, సామల హరికృష్ణ, వల్స నీలయ్య, దేవయ్య, మధుసూదన్ రెడ్డి, అంజమ్మ , మల్లేశం, కే మల్లయ్య, కే .రాజయ్య, కే. శ్రీనివాస్, కే . శంకరయ్య,రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా



సన్మానించడం జరిగింది. అమరులైన పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థులను జ్ఞాపికలతో సన్మానించారు.

# వరంగల్ సభకు బయలు దేరిన బి ఆర్ యస్ శ్రేణులు





మద్నూర్ /ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

బి. ఆర్. ఎస్. పార్టీ నిర్వహించనున్న బహిరంగ సభకు ఉమ్మడి మండలాల క్రియ శిలా శ్రేణులు తరలి వెళ్లడం జరిగిందని మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ తెలిపారు. ఆదివారం రోజున ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాల బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు మెనూర్ గ్రామంలో కలిసి కట్టుగా ర్యాలీ నిర్వహించి బి. ఆర్. ఎస్. పార్టీ జిందాబాద్, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదనలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి గోవింద్ ఇంటి వద్ద ఉమ్మడి మండలాల కార్యకర్తలు ఆల్పాహారం నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కార్యకర్తలకు దిశ నిర్దేశాలు సూచించడం జరిగింది. వరంగల్ సభ తో బి. ఆర్. ఎస్. పార్టీ ప్రభంజనం తో రాబోయే ఎన్నికల్లో మరో సారి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అనీ తెలిపారు . తెలంగాణ రాష్ట్రం బి. ఆర్. ఎస్. పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అనీ తెలిపారు. రాష్ట్ర ప్రజలు బి. ఆర్. ఎస్. పార్టీ మరియు కెసిఆర్ ప్రభుత్వాన్ని కోర్కోవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బి. ఆర్. ఎస్. పార్టీ శ్రేణులు భారీ మెజారిటీలతో గెలుపొందటం ఖాయం అనీ తెలిపారు. మెనూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహణ లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, మద్నూర్ మండల బి. ఆర్. ఎస్. పార్టీ అధ్యక్షులు బస్సీ పటేల్, పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్, మాజీ సర్పంచులు దరస్వర్ సురేష్, గఫ్ఫార్, యం. కె. పటేల్, ఉమ్మడి మండల క్రియ శిలా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మ్యూజియంలో గిరిజనుల కళాఖండాల ఏర్పాటు తీరు అమోఘం

## గుల్లకారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుస్మిత కనేరి

భద్రాచలం ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు గిరిజన హస్తకళలను ప్రాచుర్యంలోకి తేవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పిఓ బి.రాహుల్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గుల్లకారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుస్మిత కనేరి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజన సాంప్రదాయబద్ధమైన కళాఖండాలను, పెయింటింగ్ చిత్రాలను, పాతకాలపు వస్తువులను, గిరిజన కళాకారులు రూపొందిస్తున్న సాంప్రదాయ హస్త కళాకృతుల తయారీని మరియు తయారుచేసిన బొమ్మలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా నివసించే ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజన కళాకారుల నైపుణ్యాభివృద్ధి, వారు తయారుచేసిన కళాకృతులకు మార్కెట్ లింకేజీ, ఉత్పత్తి బ్రాండింగ్, గిరిజన సంపదను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడానికి కలెక్టర్, పిఓ ప్రణాళిక బద్దంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండటంతో తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి మరియు గిరిజన హస్తకళల అభివృద్ధితో పాటు సాంప్రదాయం బద్దమైన ఆదివాసి వంటకాలను త్వరలో మార్గదర్శకాలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం



జరుగుతుందని, పాత తరం ఆదివాసి గిరిజనుల కళాఖండాలను మ్యూజియంలో ఏర్పాటు చేసిన తీరు చాలా అమోఘంగా ఉందని తప్పనిసరిగా మ్యూజియం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ,ఏపిఎం వెంకయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లారీలో పట్టుబడిన 30 కేజీల గంజాయి

### లారీ తో పాటు ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

### పట్టుకున్న గంజాయి విలువ 15 లక్షలు లారీ విలువ 20 లక్షలు

భద్రాచలం ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

భద్రాచలం ఐటిసి కంపెనీ పార్కింగ్ యాడ్ లో లారీలోంచి 30 కేజీల గంజాయిని హైదరాబాద్ కు చెందిన ఎస్ టిఎఫ్ బిటీం ఎక్సైజ్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు.

ఐటిసి పేపర్ మిల్లు కోసం అవసరమైన మూడు సరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్ ఎక్కించుకొని భద్రాచలం తీసుకువచ్చాడు. ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీం ఎస్ఐ నాగరాజు మిగతా సభ్యులు కలిసి ఐటిసి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా అందులో 30 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

డ్రైవర్ శివ తో పాటు గంజ్ ఒరిస్సా కు చెందినటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రాచలంలో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు. ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ 20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. డ్రైవర్ శివ గంజాయిని తీసుకొచ్చిన అర్జున్ మరో వ్యక్తి ప్రహ్లాదును గంజాయిని, లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. గంజాయి పట్టుకున్నటువంటి ఎస్టిఎఫ్ బీటీం ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి, బీ టీం ఇంచార్జ్ ప్రదీప్ రావులు అభినందించారు.



# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గా రజనీకాంత్, నాగరాజు..

## 61 మందితో నూతన కమిటీ..

## 15 మందితో కార్యదర్శి వర్గం

## ఖమ్మంలో ముగిసిన రాష్ట్ర ఐదవ మహాసభలు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఆదివారం ముగిశాయి. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం సీతారాం ఏచూరి నగర్ లో మూడు రోజులపాటు నిర్వహించిన మహాసభల్లో రాబోయే రెండున్నర సంవత్సరాల కోసం 61 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా రజనీకాంత్ (కరీంనగర్), టి. నాగరాజు (ఖమ్మం) ఎన్నికయ్యారు. వీరితో కలిపి మొత్తం 15 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా ఏడుగురు, సహాయ కార్యదర్శులుగా ఆరుగురు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిలో అశోక్, పూజ, కిరణ్ (హైదరాబాదు), శంకర్ (రంగారెడ్డి), శ్రీకాంత్ (కరీంనగర్), శ్రీకాంత్ వర్మ (సూర్యాపేట), ప్రశాంత్ (మహబూబ్‌నగర్) ఉన్నారు. సహాయ కార్యదర్శులుగా యార ప్రశాంత్ (వరంగల్), శంకర్ (నల్గొండ), రంజిత్ రెడ్డి (సిద్ధిపేట), దీపిక, మమత, ఆదిక్ (హైదరాబాదు) ఎన్నికయ్యారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



## మృతుడు ఖమ్మం జిల్లా వాసి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 27: ముందు వెళ్తున్న వాహనాన్ని అతి వేగంతో అధిగమించడానికి (ఓవర్ టెక్) ప్రయ త్నిస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న డి వైడర్ను ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతూ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై కోమల్ల టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా ముడిగొండ మండలం గోకినపల్లి గ్రామానికి చెందిన గుంజులూరి ఉదయ్ (25) వరంగల్ నుండి హైదరాబాద్ కు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో మోటారు సైకిల్ అదుపు తప్పడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్ను అతి వేగంతో ఢీ–కొనడం వల్ల తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కోమల్లలో అయిల్ పామ్ తోట దగ్ధం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 27:

తోట పక్కన ఉన్న భూములకు సంబంధించిన రైతులు తమ భూములలో ఉన్న ముళ్ల పొదలను తొలగించి తగులబెడుతున్న క్రమంలో సుమారు రెండున్నర సంవత్సరాల కింద సాగు చేసిన అయిల్ పామ్ తోట దగ్ధమైన సంఘటన మండలంలోని కోమల్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి జనగామకు చెందిన బత్తోజు అంజనేయులు తన కుమారులు రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో కొనుగోలు చేసిన 4.38 ఎకరాలలో రెండున్నర సంవత్సరాల క్రితం అయిల్ పామ్ తోటను సాగు చేశాడు. ఈ భూమి పక్కనున్న మంద మల్లయ్య, మంద సత్తయ్య, చింతల ప్రతాప రెడ్డి భూమిలో ఉన్న ముళ్ల పొదలను ఎక్స్కవేటర్ ద్వారా తొలగించి ఎండిన తర్వాత ముళ్ల పొదలను కాలబెడుతున్న క్రమంలో అయిల్ పామ్ తోటకు మంటలు అంటుకోవడం వల్ల తోట చాలా వరకు దగ్దమైంది. ఈ మేరకు భాదిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలి పారు

# నిజాయితీ, నిబద్ధత గల ప్రజా ప్రతినిధి మడెం లక్ష్మి

### సంతాప సభలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



భద్రాచలం ఏప్రిల్ 27 (అక్షరం న్యూస్)

పార్టీయే ప్రాణంగా జీవించిన మడెం లక్ష్మి ఎంతో నిజాయితీ, నిబద్ధత గల ప్రజా ప్రతినిధిగా తన సేవలు అందించారని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. ఆదివారం నిర్వహించిన సంతాప సభలో ముందుగా మడెం లక్ష్మి చిత్రపటానికి సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, మడెం లక్ష్మి పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో జీవితాంతం పనిచేసిందని, ప్రజాసమస్యలపై గ్రామపంచాయతీ పాలక మండలిలో ధైర్యంగా పోరాటం చేసిన నాయకురాలన్నారు. 13వ వార్డు అభివృద్ధిలో ఆమె ఎనలేని కృషి చేసినట్లు గుర్తు చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పల్లూరులో నివసించిన ఆమె, భద్రాచలం వచ్చి వడదెబ్బతో మృతి చెందిందని తెలిపారు. ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఆలస్యంగా విషయం బయటపడిందని, పోలీసులు సమాచారం తీసుకుని మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారని చెప్పారు.తుది శ్వాస వరకు నీతి, నిజాయితీతో పనిచేసిన మడెం లక్ష్మి స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ నాయకులు వైవి రామారావు, బీబీజీ తిలక్, ఎన్.వి.ఎస్. నారాయణ, యు. జ్యోతి, కుంజ శ్రీనివాస్, రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్ ది

### మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి.

తొగుట ఏప్రిల్ 27

జల దృశ్యంలో చిన్న ధారగా మొదలై తెలంగాణలోని సబ్బండ వర్గాలను తనలో కలుపుకొని..దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ళ లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేట లో బి ఆర్ ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య తో కలిసి పాల్గొని మాట్లాడారు....సాధించుకొన్న రాష్ట్రాన్ని సకల జనుల ప్రగతి వేదికగా మార్చి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ రాక ముందు గుక్కెడు తాగు, సాగునీటికోసం, కరెంటు కోసం అష్ట కష్టాలు పడ్డామని గుర్తు చేశారు.నాడు తెలంగాణ అంటేనే వెక్కిరించిన గొంతులు, నేడు మన వెన్నంటి వొచ్చేలా చేసిన ఘనత కేసీఆర్ కార్యదీక్షా దక్షతకే దక్కుతుందన్నారు. నాడు తెలంగాణ వొస్తే ఏమొస్తాయో అని చెప్పిన కేసీఆర్ నిధులు, నీళ్లు, నియామకాలు అందించి తెలంగాణ సాధనకు ఫల ప్రదం చేయడం జరిగిందన్నారు.రైతు బిడ్డగా 65 వేల కోట్లు రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు..ఇది దేశ చరిత్రలో ఒక రికార్డు అన్నారు.. తెలంగాణ తో పాటు దేశ ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి వెన్నంటి నిలిచిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా

**సోనియాకు సాష్టాంగ నమస్కారం మరిచారా?**
**కాంట్రాక్టర్లకు బకాయిలు, సర్పంచ్‌లకు బాకీలు కేసీఆర్ హయాంలో పెట్టినవే..**
**మేం ఇబ్బంది పెట్టాలనుకుంటే సభ జరిగేదేనా?: మంత్రి పొంగులేటి**
**నియంతలా కేసీఆర్ మాటలు: సీతక్క**
**సోనియాగాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయాలి: పొన్నం**
**కేసీఆర్‌లో ఇంకా గర్వం పోలేదు: జూపల్లి**

హైదరాబాద్, ఏప్రిల్ 27 : మనసంతా విషాన్ని నింపుకొన్న కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీని విలన్‌గా చూపించే ప్రయత్నం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీని విలన్‌గా చూపిస్తున్నారా? అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కేసీఆర్ సాష్టాంగ నమస్కారం చేసిన సంగతి మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఇవ్వట్లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్ని అంశాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా? అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఆదివారం సీఎం రేవంత్ నివాసం వద్ద మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు దళితుడిని సీఎం చేయలేకపోయిన కేసీఆర్.. ఇప్పుడు కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా దళితుడికి ఇచ్చి ఉండవచ్చు కదా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లకు ప్రభుత్వ బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు.

80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్.. ఆ జ్ఞానాన్ని అసెంబ్లీలో ప్రదర్శిస్తారనుకున్నామని, కానీ రాలేదని ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ కలలు కంటున్నారు. కేసీఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ సభలకు రాకుండా ఆటోడ్రైవర్లను, ప్రైవేటు టాక్సీ డ్రైవర్లను ఇబ్బంది పెట్టారు. ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకోనివ్వకుండా చేశారు. మేమూ అలా ఇబ్బంది పెట్టాలనుకుంటే కేసీఆర్ సభ జరిగి ఉండేదే కాదు.." అని పొంగులేటి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి, ట్యాపింగ్ చేసిన వారిని విదేశాల్లో ఉంచి డ్రామాలాడుతున్న కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతికత లేదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డును దగ్గరి వాళ్లకు లీజుకు ఇచ్చుకున్నదెవరని.. మద్యం దుకాణాల టెండర్లను ముందే ఎందుకు పిలిచారని ప్రశ్నించారు. ఒక నియంత తన అధికారాన్ని కోల్పోయిన తర్వాత మాట్లాడినట్టుగా కేసీఆర్ ప్రసంగం ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. వారి కుటుంబంలో చీలికలు పెరుగుతున్నాయన్న బాధ కేసీఆర్‌లో కనిపించిందని పేర్కొన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత ఖరీదైన కార్లలో తిరగొచ్చుగానీ.. పేద మహిళలు ఆర్టీసీ బస్సుల్లో తిరగొద్దా? అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలను సొల్లు కబుర్లంటూ అవమానించిన కేసీఆర్‌కు.. మళ్లీ అసెంబ్లీకి వచ్చే అర్హత ఉందా? అని నిలదీశారు. మరి ఆయన కొడుకు, అల్లుడిని అసెంబ్లీకి ఎందుకు పంపుతున్నారని ప్రశ్నించారు.



ఆ మాటలు ఉపసంహరించుకోవాలి: పొన్నం

తెలంగాణ పాలిట విలన్ కాంగ్రెస్ పార్టీ అన్న కేసీఆర్ మాటలను ఉపసంహరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోనియాగాంధీ తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరూ ఇవ్వలేరన్న సంగతి కేసీఆర్‌కు తెలుసని చెప్పారు. సోమవారం అన్ని జిల్లా కేంద్రాల్లో సోనియా గాంధీ చిత్రపటాలకు పాలతో అభిషేకం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ సభకు జనం రాకుంటే.. ఆ నెపం పోలీసులు, ప్రభుత్వంపైకి నెట్టడం ఏమిటని నిలదీశారు. జనం రాకపోవడం వల్లే.. కేసీఆర్ అరగంట సేపు వేదికపైకి రాలేదన్నారు.

కేసీఆర్ ఇంట్లో వేల కోట్లు: జూపల్లి


కేసీఆర్ హయాంలో జరిగిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. అక్షయపాత్ర లాంటి ఔటర్ రింగ్ రోడ్డును కేసీఆర్ అమ్ముకున్నారని ఆరోపించారు. అధికారం పోయినా కేసీఆర్‌లో గర్వం పోలేదని విమర్శించారు. కేసీఆర్ నిజాయతీపరుడైతే ఆయన పార్టీకి రూ. 1,500 కోట్ల ఫండ్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో పనిచేసిన ఇంజనీర్ దగ్గరే రూ.వంద కోట్లపైగా ఆస్తులు దొరికాయని.. కేసీఆర్ ఇల్లును సోదా చేస్తే రూ. వేల కోట్లు దొరుకుతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభలో కేసీఆర్ ప్రసంగంలో స్వయం డబ్బా, పరనింద తప్ప ఏమీ లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. కేసీఆర్ రెచ్చగొడితే రెచ్చిపోడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. కేసీఆర్‌కు సీఎం పదవే కాంగ్రెస్ పెట్టిన భిక్ష అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మొగల్ ఢిల్లీ సుల్తానుల చరిత్ర మాయం

**7వ తరగతి సాంఘిక శాస్త్ర పుస్తకంలో పూర్తిగా తొలగించిన ఎన్‌సీఈఆర్టీ**
**మగధ, మౌర్యులు, శాతవాహనులు వంటి సామ్రాజ్యాలపై పాఠ్యాంశాల చేర్పు**
**మహాకుంభమేళా గురించి ప్రస్తావన**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: ఎన్‌సీఈఆర్టీ 7వ తరగతి కొత్త సాంఘిక శాస్త్ర పుస్తకంలో మొగల్స్, ఢిల్లీ సుల్తానుల చరిత్ర పాఠ్యాంశాలను పూర్తిగా తొలగించారు. వాటి స్థానంలో ప్రాచీన భారతీయ రాజవంశాలైన మగధ, మౌర్యులు, శాతవాహనులు, శుంగలు వంటి రాజ్యాలపై కొత్త చాప్టర్లను ప్రవేశపెట్టారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)–2020, నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సీఎఫ)–2023లో భాగంగా ఈ కొత్త పుస్తకాలను రూపొందించారు. 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్, పార్ట్–1' పేరుతో ఉన్న ఈ కొత్త సాంఘిక శాస్త్ర పుస్తకంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల జరిగిన మహా కుంభమేళాతో పాటు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలైన మేకిన్ ఇండియా, బేటీ బచావో–బేటీ పడావో వంటి అంశాల గురించి ప్రస్తావించారు. 'భూమి పవిత్రంగా ఎలా మారుతుంది' అనే చాప్టర్ భారత్‌తో పాటు బయటి ప్రాంతాల్లో అన్ని మతాలు పవిత్రంగా పరిగణించే ప్రదేశాలు, తీర్థయాత్రలపై దృష్టిపెట్టింది. ఇందులో 12 జ్యోతిర్లింగాలు, చార్‌దామ్ యాత్ర, శక్తిపీఠాలతో కూడిన పవిత్ర భౌగోళిక ప్రాంతాల వివరాలను చేర్చారు. అదేవిధంగా వివి?ధ చాప్టర్లలో జానపద, సమ్రాజ్, అధిరాజా, రాజాధిరాజా అనే సంస్కృతం పదాలను జోడించారు. ఇంకా గ్రీకులపై కూడా వివరణాత్మక విభాగాలు అందించారు.

గత ఏడాది 3, 6వ తరగతులకు కొత్త పుస్తకాలను ప్రవేశపెట్టిన ఎన్‌సీఈఆర్టీ.. ఈ ఏడాది 4, 7వ తరగతులకు అప్‌డేటెడ్ వెర్షన్ల పుస్తకాలను తీసుకువచ్చింది. 7వ తరగతి సాంఘిక శాస్త్రం పార్ట్–2 పుస్తకాన్ని కూడా త్వరలో విడుదల చేస్తామని ఎన్‌సీఈఆర్టీ అధికారి ఒకరు చెప్పారు. అయితే తొలగించిన పాఠ్యాంశాలను రెండో పార్టులో చేరుస్తారా? అనే ప్రశ్నకు మాత్రం స్పందించలేదు. కాగా, ఎన్‌సీఈఆర్టీ అంతకుముందు సిలబస్ హేతుబద్ధీకరణలో భాగంగా 2022–23లో మొగల్స్, ఢిల్లీ సుల్తానులకు సంబంధించిన సెక్షన్లను కొంత మేర తగ్గించారు. వారి విజయాలకు సంబంధించిన రెండు పేజీల టేబుల్‌తో పాటు తుగ్లక్‌లు, ఖిల్జీలు, లోడీల రాజ్యాల వివరాలకు కోత పెట్టారు. ఇప్పుడు కొత్త పుస్తకంలో వారికి సంబంధించిన అన్ని వివరాలను పూర్తిగా తొలగించారు. 7వ తరగతి కొత్త సోషల్ సైన్సెస్ పుస్తకం ముందుమాటలో 'ఈ పుస్తకంలోని అంశాలు మన విద్యార్థులు అభివృద్ధి చేయాలని కోరుకునే విలువలను ఏకీకృతం చేస్తాయి. భారతీయ సంస్కృతి లోతుల్లోకి వెళ్లాయి. వయసుకు తగినట్లుగా ప్రపంచ దృక్పథాలను పరిచయం చేస్తాయి' అని ఎన్‌సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లాని రాశారు.




# సెల్ లో బందీలైతే మెదడు మొద్దుబారుతుంది

**తాజా సర్వేలో వెల్లడి**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: జీవితాన్ని ఎంతో సులభతరం చేసి, సమయాన్ని ఆదా చేస్తున్న సెల్‌ఫోన్లతో లాభం ఎంతుందో నష్టం కూడా అంతకన్నా ఎక్కువగా ఉందని సర్వేలు హెచ్చరిస్తున్నాయి. పిల్లలైతే సెల్‌ఫోన్‌లో బందీలవుతున్నారు. స్క్రీన్‌లను విడిచిపెట్టడం లేదు. దీంతో నిద్రలేమి, కుంగుబాటు వంటి తీవ్ర సమస్యలు తలెత్తుతాయని ఇప్పటికే రుజువైంది. ఇది మానవ మేధోశక్తిపైనా ప్రభావం చూపుతుందని, ఫలితంగా ఐక్యూ స్థాయి తగ్గిపోతుందని మిషిగాన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన 'మానిటరింగ్ ది ఫ్యూచర్' సర్వేలో వెల్లడైంది. సర్వే సమాచారాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ ప్రచురించింది. స్క్రీన్ టైం అధికమైతే టీనేజర్లు, యువకుల్లో వివేచన సామర్థ్యం తగ్గుతున్నట్టు తేలింది. ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి మందగించడం, ప్రాథమిక స్థాయి తార్కిక శక్తి లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. మెదడు పనితీరులోనే మార్పులున్నట్టు గుర్తించారు. గతంలో పిల్లలు, టీనేజర్లు పుస్తకాలు, చిన్న కథలు చదివేవారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ వచ్చాక పుస్తక పఠనంపై ఆసక్తి కనబరిచేవారే లేరు. అమెరికాలో జరిగిన సర్వే ప్రకారం 2012లో 45శాతం మందికి పుస్తక పఠనం అలవాటుగా ఉండేది. 2021 నాటికి అది 38 శాతానికి పడిపోయింది. ప్రతిదీ ఒక క్లిక్, స్వైప్ ద్వారా లభిస్తుండడంతో దేన్నీ గుర్తించుకోవాల్సిన అవసరం లేకపోయింది. దాంతో స్పష్టంగా ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారు.



# మేఘాలను ప్రేరేపించి..మెరుపులు పుట్టించే డ్రోన్

**జపాన్ ఇంజనీర్ల ఘనత**

**పుట్టే మెరుపు నుంచి విద్యుత్‌శక్తిని ఒడిసిపట్టేందుకు ప్రయోగాలు**

టోక్యో, ఏప్రిల్ 27: తివిరి ఇసుమున తైలము తీయవచ్చో లేదో గానీ.. 'ఒడిసి మెరుపున విద్యుత్తు లాగుతాము' అంటున్నారు జపాన్ ఇంజనీర్లు! రుణావేశిత (నెగెటివ్ చార్జ్) మేఘాలు భూమివైపు ఆకర్షితమై విద్యుత్‌శక్తిని విడుదల చేయడం వల్ల మెరుపులు పుడతాయి. వీటి వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా 24 వేల మంది చనిపోతున్నట్టు అంచనా. అంతకు పది రెట్ల మంది గాయపడుతున్నారు. పెద్ద ఎత్తున ఆస్తినష్టం సంభవిస్తోంది. కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతింటుంటాయి. అందుకే ఎత్తైన భవనాలు, నిర్మాణాల్లో.. పిడుగుపాటును తట్టుకునే కండక్టర్లను ఏర్పాటు చేస్తారు. అలాంటివి ఏర్పాటు చేయలేని క్రీడా మైదానాల వంటి చోట్ల పిడుగుపడితే? అలాంటి పిడుగుల వల్ల జపాన్‌లో ఏటా రూ.6–11 వేల కోట్ల దాకా ఆస్తినష్టం సంభవిస్తోంది. దీంతో "అలాంటి చోట్ల మేఘాలు విద్యుత్‌శక్తిని విడుదల చేసేదాకా ఆగడం? నష్టపోవడం దేనికి? రుణావేశిత మేఘాలు మోహరించినప్పుడు.. మెరుపులు పుట్టేలా ప్రేరేపించి.. అప్పుడు జనించే మెరుపును మనకు కావాల్సిన మార్గంలోకి మళ్లించి విద్యుత్తు లాగేద్దాం" అని జపాన్‌కు చెందిన 'నిహాన్ టెలిగ్రాఫ్ అండ్ టెలిఫోన్ కార్పొరేషన్ (ఎన్‌టీటీ) ఇంజనీర్లు అనుకున్నారు. ఆ దిశగా తీవ్ర పరిశోధనలు చేసి ఓ డ్రోన్‌ను రూపొందించారు. అది మేఘాలకు సమీపంలోకి వెళ్లి రుణావేశిత మేఘాలను గుర్తించి, విద్యుత్తు క్షేత్రాల్లో హెచ్చుతగ్గులు సృష్టించడం ద్వారా ఆ మేఘం విద్యుత్‌శక్తిని విడుదల చేసేలా (మెరుపును పుట్టించేలా) చేస్తుంది. 2024 డిసెంబరు 13న ఒక డ్రోన్ సాయంతో భూమి నుంచి 984అడుగుల



ఎత్తున ఒక మేఘాన్ని ప్రేరేపించి మెరుపు పుట్టేలా చేశారు. ఈ పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చే సి.. మెరుపు నుంచి విద్యుత్ శక్తిని ఒడిసిపట్టేలా కృషి చేస్తున్నట్టు ఎన్‌టీటీ ఇంజనీర్లు తెలిపారు.

# బినామీల గుట్టు విప్పని హరిరామ్!

**ఆస్తుల లెక్క రూ.200 కోట్ల పైమాటే.. కాళేశ్వరం ఈఎన్‌సీకి 14 రోజుల రిమాండ్**
**చంచల్‌గూడ జైలుకు తరలింపు**

హైదరాబాద్, ఏప్రిల్ 27: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన కాళేశ్వరం ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ కూడబెట్టిన ఆస్తుల విలువ రూ.200 కోట్ల పైమాటేనని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, తన బినామీల గుట్టును హరిరామ్ బయటపెట్టలేదని సమాచారం. దీంతో ఆయ న్ను కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టాలని ఏసీబీ భావిస్తోంది. హరిరామ్‌ను శనివారం అదుపులోకి తీసుకున్న అధికారులు ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచారు. న్యాయమూర్తి 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ విధించగా హరిరామ్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

వేలకోట్ల పనుల్లో భాగస్వామి

కాళేశ్వరం ప్రాజెక్టు సహా నీటిపారుదల శాఖలోని పలు ముఖ్యమైన ప్రాజెక్టుల్లో హరిరామ్ కీలకపాత్ర పోషించారు. హరిరామ్ చేతుల మీదుగా వేలకోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల పనులు జరిగాయి. ఈ క్రమంలోనే హరిరామ్ భారీగా అక్రమఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో రూ.200 కోట్లకు పైగా విలువ ఉండే ఆస్తులను ఇప్పటిదాకా గుర్తించామని అధికారులు అంతర్గత సంభాషణల్లో పేర్కొంటున్నారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం ఉన్న మర్కూక్ మండలంలో హరిరామ్ 28 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో హరిరామ్‌కు రెండు విల్లాలుండగా వాటి విలువ రూ.10 కోట్లకు పైనే ఉంటుందని సమాచారం. ఇక, హైదరాబాద్‌లోని శ్రీనగర్‌కాలనీ, మాదాపూర్, నార్సింగ్ ప్రాంతాల్లో ఆయనకు ఉన్న ఫ్లాట్ల విలువ రూ.10 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఏపీ రాజధాని అమరావతిలో హరిరామ్‌కు ఉన్న వాణిజ్య స్థలం విలువ రూ.20 కోట్లు ఉండవచ్చునని చెబుతున్నారు. ఇవే కాక, పటాన్‌చెరు లాంటి కీలక ప్రాంతంలో 20 గుంటల స్థలం, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు, బొమ్మలరామారంలో ఆరు ఎకరాల మామిడితోటలో ఖరీదైన ఫామ్‌హౌస్, కొత్తగూడెంలో ఓ వాణిజ్య సముదాయం, కుత్బుల్లాపూర్, మిర్యాలగూడలో ఇళ్ల స్థలాలు గుర్తించారు. హరిరామ్‌కు చెందిన కొన్ని బ్యాంకు లాకర్లు ఇంకా తెరవాల్సి ఉంది. కాగా, హరిరామ్‌ను విచారించే విషయంలో వారం రోజులు కస్టడీ కోరుతూ ఏసీబీ సోమవారం న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.



## ఉగ్రదాడికి నిరసనగా రేపు పెద్దపల్లి బంద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకుల ప్రకటన.



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 27 అక్షరం న్యూస్**

కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహాల్గామ్ లో యాత్రికులపై ఈ నెల 22న పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని చంపిన ఘటనను పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారద, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ ఖండించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29 న మంగళవారం పెద్దపల్లి బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బందుకు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బందు పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీనారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యానికి భరోసానిచ్చిన నసీమా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని విట్టల్ నగర్ లో నివాసం ఉండే మొక్క వాణి అనే నిరుపేద మహిళ పక్షవాతంతో గత కొన్ని రోజులుగా బాధపడుతుంది. తనకు ఎలాంటి జీవనాధారం లేని మహిళ మందులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నసీమా మూడు నెలలకు సరిపడా మందులను అందించారు. అదేవిధంగా భవిష్యత్తులో తనకు ఎలాంటి నిత్యవసరాలు అవసరం ఉన్న తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బస్తీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ మహేందర్ మహేష్ రమేష్, బస్తీవాసులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ భార్య ప్రసవం

### ... మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి
### ... ఆదర్శంగా నిలిచిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 అక్షరం న్యూస్**

గోదావరిఖని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దంపతులకు వారసుడొచ్చాడు. గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ కోయ శ్రీహర్ష భార్య విజయకు ప్రభుత్వ వైద్యులు ప్రసవం చేయగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఏరియా ఆసుపత్రికి సంబంధించిన సీనియర్ వైద్యురాలు హెచ్వోడి అరుణ నేతృత్వంలో శిరీష,లక్ష్మి వైద్య బృందం కలెక్టర్ భార్యకు శస్త్ర చికిత్సలు నిర్వహించి పురుడు పోశారు.కలెక్టర్ భార్య విజయ గర్భవతిగా ఉన్నప్పటి నుండి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి లోనే వైద్య సేవలను పొందుతుంది. ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు నిర్వహించుకుంది. కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఇది రెండో సంతానం ,మొదటి సంతానంలో కూడా కుమారుడు జన్మించగా రెండో సంతానంలో కూడా కలెక్టర్ కు మరో వారసుడొచ్చాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ భార్య కు సక్సెస్ గా ఆపరేషన్ జరిగి పండంటి బిడ్డకు జన్మనివ్వడంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబరంలో ఉన్నారువైద్యులతో ఒక తండ్రిగా కలెక్టర్ తన ఆనందాన్ని సంతోషాన్ని పంచుకోవడం కనిపించింది. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలు పొందాలన్న సర్కారు ఆలోచన విధానాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తూచా తప్పకుండా పాటించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలు పొందాలన్న ఆలోచన విధానంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. కలెక్టర్ తీరును అందరూ అభినందించారు.

## 121 వ మన్ కి బాత్ లైవ్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

లక్ష్మీనగర్ మండలం 224వ భూత్ పరిధిలో బీజేపీ నాయకుడు శ్రీ దండు పవన్ సాయి గారి నివాసంలో నిర్వహించిన 'మనకి బాత్' లైవ్ కార్యక్రమాన్ని బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి వీక్షించారు.ప్రతీ నెల చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నిర్వహించే మన్ కి బాత్ లైవ్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులతో కలిసి వారు వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రజల సమస్యలపై చూపిస్తున్న ఆసక్తి, దేశాభివృద్ధికి చేస్తున్న కృషి ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు మోదీ గారి సందేశాన్ని ఇంటింటికీ చేర్చాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్,గజ్జెల భాస్కర్,మాదర బోయిన రాకేష్, కర్ణాకర్,పవన్,సంతోష్,బుంగ మహేష్,లక్ష్మీ, ఉన్నారు..

# ఈ మేడేతో కార్మిక లోకం మరోసారి కేంద్ర వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలి... చిలుక శంకర్ పిలుపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించడమే కాకుండా మళ్లీ కార్మికుల హక్కులు కాళరాత్రి నల్ల చట్టాలు తెచ్చిందని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ అన్నారు ఆదివారం ఎన్టిపిసి లోని ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈసారి రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు కార్మికులు రైతాంగం పెద్ద ఎత్తున మే డే ఉత్సవాలలో పాల్గొని ఉద్యమ స్ఫూర్తి పొందాలని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని 256 కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపులో పాల్గొనడానికి సిద్ధం కావాలని అన్నారు దేశానికి వెన్నెముక అయిన రైతులకు కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం మేలు చేయడం లేదని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న 29 చట్టాలను మార్చి వేసి కోడులు తెచ్చాడని దీనివల్ల కార్మిక వర్గం క్రమక్రమంగా తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు వేతనాలు తగ్గించి పని గంటలు పెంచడానికి ప్రైవేటు రంగంలో పెట్టుబడును ప్రోత్సహించాలనే కారణంతో ఈ విధానాలు అవలంబిస్తున్నారని అన్నారు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని పోరాడి సాధించుకున్న హక్కులన్నీ అణిచి వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో 60 శాతం అసంఘటిత రంగంలో 82% కార్మిక కుటుంబాలు



ఉన్నాయని కేంద్ర ప్రభుత్వాలే లెక్కలు తేల్చాయి కానీ ఈ కార్మిక రంగానికి కనీస వేతనాలు 26 వేలు ఉండాలని చెప్పిన నివేదికలను కూడా అమలు చేయడం లేదన్నారు రాబోయే కాలంలో ఎక్స్గ్రేషియా రక్షణ తదితర సౌకర్యాలని పోతాయని అన్నారు పని గంటలు కూడా మరో నాలుగు గంటలు పెంచడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని అన్నారు మేడే రోజు ఎన్టిపిసి లో 400 మంది కార్మికులతో ర్యాలీ నిర్వహిస్తున్నామని సదస్సు కూడా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు

విలేకరుల సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ బి బుచ్చన్న కోశాధికారి ఆర్ రాయమల్లు గుండు రాజన్న పి వై ఎల్ నేత సుధాకర్ ట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు కొమురన్న జే స్వామి కే ప్రవీణ్ తిరుపతి పి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## 30 లక్షలు మంజూరు చేసినందుకు
# నరేంద్ర మోడీకి పాలాభిషేకం

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 27(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో దాదాపు 30 లక్షల రూపాయల తో ఆయుర్వేదిక్ హాస్పిటల్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు చేసినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఓదెల మండల కేంద్రంలో ని 40 సంవత్సరాల నుండి జగదంబ సెంటర్ దగ్గర ఉన్నటువంటి ఆయుర్వేదిక్ హాస్పిటల్ శిధిలా వ్యవస్థ కి చేరడంతో గ్రామ ప్రజల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో ప్రతి జిల్లాలోఒక గ్రామనికి ఆయుర్వేదిక్ హాస్పిటల్ కి మంజూరు ఇచ్చినట్టు మన ఓదెల గ్రామానికి కూడా లో కావడం చాలా సంతోషంగా ఉందని గత పాలకులు ఏ రోజు కూడా ఇలాంటి ఆయుర్వేదిక్ దవాఖానాలను పట్టించుకున్న పాపాన పోలేదని ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండల కేంద్రంలోని ఓదెల గ్రామాన్ని ఎంచుకొని హాస్పిటల్ ఇవ్వడం తో గ్రామ ప్రజలు సంతోషం సత్యం చేశారు ఈ యొక్క హాస్పిటల్ మంజూరు తో 100 సంవత్సరాల వరకు గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు ఆయుర్వేదిక్ హాస్పిటల్ కి దాదాపు 30 లక్షల రూపాయలతో కొత్త భవనము మంజూరు ఇవ్వడం తో . దీనికి కృతజ్ఞత భావం తో ఓదెల మండల



కేంద్రంలోని బిజెపి కార్యకర్తలు మరియు ఓదెల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది . అలాగే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వానికి మరియు దీనికి కృషి చేసినటువంటి తెలంగాణ బిజెపి నాయకులకు జిల్లా నాయకులకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఓదెల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి మెరుగు సారంగం బీజేపీ యువ నాయకులు దాత రాకేష్ పటేల్ ఎ%శీ%బాడీ కుమార్ ఎంబడి మల్లేష్ వంగరి చందు రామినేని రాజేంద్రప్రసాద్ రాచర్ల అశోక్ శతల్ల కుమార్ నాగపురి రామచంద్రం క్యాతం సాయి కొక్కుల శ్రీకాంత్ చింతం సత్యనారాయణ ముంజల మహేందర్ సునీల్ గట్టు చరణ్ లేశెట్టి అఖిల్ ముద్దసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ బిల్లు భూ దోపిడీని, ఆక్రమణలను అరికడుతుంది...

### ఏ ఒక్క పేద ముస్లిం కుటుంబానికి న్యాయం జరగలేదని..
### నేటి సవరణతో రానున్న రోజుల్లో పేద ముస్లింస్ అందరికీ న్యాయం జరుగుతుంది..
### ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27( అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ మరియు సత్తుపల్లి ఇంచార్జ్ నంబూరు రామలింగేశ్వర ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లు పై జనజాగన కార్యక్రమంలో భాగంగా మేధావుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్,వక్ఫ్
బిల్లు జిల్లా కో కన్వీనర్ రాజేష్ గుప్తా, ప్రముఖ న్యాయవాది కొండపల్లి విజయ్ కుమార్, సోమరాజు రామప్ప పాల్గొని సభని ఉద్దేశించి మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు భూ దోపిడీని, ఆక్రమణలను అరికడుతుందని. గతంలో ఉన్న వక్ఫ్ చట్టం వల్ల ఏ ఒక్క పేద ముస్లిం కుటుంబానికి న్యాయం జరగలేదని, నేటి సవరణతో రానున్న రోజుల్లో పేద ముస్లింస్ అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. నరేంద్ర మోడీ ఏ నిర్ణయం తీసుకున్నా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల్ని సమదృష్టితో చూస్తూ అన్ని వర్గాల ప్రజలకి న్యాయం జరిగే విధంగా చట్టరూప కల్పన చేస్తారని. గతంలో త్రిబుల్ తలాక్ కారణంగా విదేశాల నుండి వచ్చిన వ్యక్తులు హైదరాబాదులోని ముస్లిం ఆడపిల్లల్ని వివాహం చేసుకొని మూడు నెలలు కాగానే త్రిబుల్ తలాక్ చెప్పి వదిలేసి వెళ్లిపోయే వారని. స్థానికంగా కూడా మహిళలకు వివాహం విషయంలో భరోసా లేకుండా ఏ నిమిషం భర్త త్రిబుల్ తలాక్ చెప్పి వదిలి వెళ్ళిపోతాడు అని భయంతో బతికే నాటి నుండి. నేడు త్రిబుల్ తలాక్ రద్దు తర్వాత మహిళలు తమ వివాహ విషయంలో భరోసాతో బ్రతుకుతున్నారని అన్నారు. కాబట్టి మోడీ చేపట్టే ఈ చట్ట సవరణ బిల్లుకు సంబంధించి ప్రతి అంశాన్ని మారుమూల గ్రామంలోని ముస్లిం సోదరులకు చేరవేయాలని కొందరు రాజకీయ
లబ్ధి కోసం ఉన్నవి లేనివి కల్పించి ముస్లిం సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని. వారికి అర్థమయ్యే రీతిలో వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత మేధావి వర్గానికి ఉందని కాబట్టి ప్రతి కార్యకర్త ఈ అవగాహన కల్పించడంలో ముందుండాలని అన్నారు. అనంతరం వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ముస్లిం మహిళలు బీజేపీ నాయకులు నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు భువనగిరి కృష్ణారావు, కోరుకొండ వెంకటేశ్వరరావు, గట్టె వాసు, మల్లిఖార్జున రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, పరసా రాంబాబు,మట్టా ప్రసాద్, ఓరుగంటి రాము, మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, పాలకొల్లు శ్రీనివాస్, బొర్రనరసింహ రావు, గుమ్మా రామకృష్ణ, చెల్లా నాగులు, సీనియర్ నాయకులు పమ్మి నరసింహ రావు, వందనపు భాస్కర్ రావు, షేక్ శుభని, మన్నే నరసింహ మూర్తి, దొడ్డపనేని కృష్ణయ్య, రఘునాథరెడ్డి,శాలి శివ, తెనాలి అశోక్, శివ,మెరుగు శేషగిరిరావు, ఆచంట సుబ్రహ్మణ్యం, సాయి చందు, గాయం నాగరాజు,పేర్ల మహేష్, గుండపనేని అనిల్, రెడ్డి వినయ్, జాల అప్పారావు, కృష్ణయ్య, వేంకటేశ్వర రావు, ఉబ్బల కృష్ణ, మాదిరాజు శ్రీనివాస్, బండి వెంకట రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పిచ్చయ్య, యమవరపు అప్పారావు, మీరు సీతారాములు, కిన్నెర మహేష్, పలువురు ముస్లిం మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ల





# యరగర్ల పిచ్చయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన...
# అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27( అక్షరంన్యూస్)**
ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తండ్రిగారైన యరగర్ల పిచ్చయ్య శనివారం సాయంత్రం వారి నివాసం వివి పాలెం లో అనారోగ్యంతో మృతి చెందారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు పిచ్చయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుమారులు హనుమంతరావు నాగరాజు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మనకు జన్మనిచ్చి, తమ జీవితాన్ని ధారపోసి మనలను ఉన్నత స్థితికి చేర్చిన కన్న తండ్రి మరణం తన సంతానానికి ఎంతో వేదన మిగిలిస్తుందని మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య మరణం పట్ల తీవ్ర



విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,తోట రామారావు, వాగదాని కోటేశ్వరరావు, శెట్టి రంగారావు, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య పంకు మురళి, పంకు కిషోర్,పంకు అప్పారావు, పంకు నరసింహారావు,పరిటాల భద్రయ్య,వీరబాబు, పల్లపు భద్రం, లింగయ్య, తదితర యాదవ సంఘం ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# లాక్రోస్ జాతీయస్థాయి టోర్నమెంట్‌కు
# ఖమ్మంజిల్లా క్రీడాకారిణి ఎంపిక..

### క్రీడల్లో రాణించిన తల్లాడ విద్యార్థి దగ్గుల కార్తిక రెడ్డి..
### హర్షం వ్యక్తం చేసిన తల్లాడ మండల నాయకులు..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**
ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో ఈ నెల 28వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించనున్న లాక్రోస్ 3వ జూనియర్, సీనియర్ నేషనల్ టోర్నీలో పాల్గొనే, తెలంగాణ జూనియర్, సీనియర్ జట్లకు వివిధ జిల్లాల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా నుండి తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె దగ్గుల కార్తిక రెడ్డి ఎంపికైంది. హైదరాబాదులో విద్యనభ్యసిస్తున్న కార్తిక రెడ్డి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తూ జాతీయ పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా నుండి కార్తిక రెడ్డి ఒక్కరే ఎంపిక కావటం తల్లాడ పట్టణానికి ఎంతో గర్వకారణం. మండల నాయకులు హర్షం..లాక్రోస్ జాతీయస్థాయి పోటీలకు తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల కార్తిక రెడ్డి ఎంపిక కావడం పట్ల తల్లాడ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్, తల్లాడ మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దగ్గుల నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు, బీఆర్ఎస్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్స్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

### హర్షం వ్యక్తం చేసిన టీజీ.పీ.ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు : రామచందర్

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.27/అక్షరం న్యూస్:**
ప్రభుత్వ ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్స్ గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హెల్త్ మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది . ప్రభుత్వ ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్స్ గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల (టీజీ.పీ.ఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రామచందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఫార్మసిస్ట్ అసోసియేషన్ (టిజి.పి.ఏ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గత ఏడాది 21.02.24 రోజున అందించిన అభ్యర్థన మేరకు 2213 ప్లానింగ్ ఏ/2024 ద్వారా ప్రభుత్వానికి రికమెండ్ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పంపడం జరిగిందన్నారు. అట్టి లేఖలో వివరించిన ప్రకారం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజున దానికి కావలసిన జీవోలను జారీ చేసి ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఫార్మసిస్టుల పేరు ఫార్మసీ ఆఫీసర్ గా మార్చడంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆనందం నెలకొందని, ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హెల్త్ మినిస్టర్, హెల్త్ కమిషనర్, (టీజీ.పీ.ఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీకి (టీజీ.పీ.ఏ) జిల్లా అధ్యక్షుడు రామచందర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు, లక్ష్మీ నరసింహా రావు, కుటుంబరావు, వేణుమాధవ్, సౌమ్య, పద్మ, లక్ష్మీ, కృతజ్ఞతలు తెలిపారు.



# పర్మిషన్ లేని ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ సీజ్

### ...జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 27 అక్షరం న్యూస్**
గోదావరిఖని పట్టణంలో ఓ ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాన్ని శనివారం రోజున విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దానిని సీజ్ చేయడం జరిగింది నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి స్కానింగ్ సెంటర్లను వారు తనిఖీ చేసే అధికారం ఉంటుంది అందులో భాగంగా వారు ఆ సెంటర్ ని సందర్శించడం జరిగింది తెలిపారు ఇలాంటి రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్ వలన చాలామందికి నష్టం జరుగుతుంది కావున వారు పై అధికారుల ఆదేశానుసారం ఆ సెంటర్ ని సందర్శించి పర్మిషన్ లేని కారణంగా దాన్ని సీజ్ చేయడం జరిగిందని అన్నారు అది దృష్టిలో ఉంచుకొని అక్కడ ఉన్న సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని పట్ల దురుసుగా ప్రవర్తించడం జరిగింది అదే కాకుండా ఆ అధికారిని హాస్పిటల్స్ సిబ్బందిని దూషించారని వారి పైన కేసు పెట్టడం జరిగిందని దానిని తెలంగాణ పారామెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ మరియు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మెడికల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బి దేవి సింగ్ మరియు జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ మరియు జాయింట్ సెక్రటరీ రమేష్ దీనిని తీవ్రంగా ఖండించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని పైన పెట్టినటువంటి కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల వైద్య ఆరోగ్యశాఖ



సిబ్బందితో దశలవారీగా ఆందోళన చేస్తామని అవసరమైతే విధులను కూడా బహిష్కరిస్తామని వారు తెలియజేయడం జరిగిందని దీనిని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనియెడల ఇట్టి విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలియజేయడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు

### జూలూరుపాడు నుండి బయలుదేరిన ..
### బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ భారీ
### ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన..
### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, యల్లంకి సత్యనారాయణ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27/ వైరా (అక్షరంన్యూస్)**
వరంగల్ ఎరకతుర్తి లో జరిగేబీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల నుండి పెద్ద ఎత్తున బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ భారీ ర్యాలీని జెండా ఊపి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. .

## బిఆర్ఎస్ రజితోత్సవ సభకు బయలుదేరిన వెళ్లిన..
## కేశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 /తల్లాడ (అక్షరంన్యూస్ )**
కేశ్వాపురం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వనిగండ్ల వెంకటేశ్వరరావు జెండా ఎగరవేసి వరంగల్ఎ ల్కతుర్తి బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవసభకు కి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చావ నాగేశ్వరరావు వనిగండ్ల పిచ్చయ్య కట్టా బుచ్చయ్య మన్నేపల్లి రామారావు కోలా లింగయ్య కట్టా గురవయ్య రంగశెట్టి రమేష్కట్టా రామారావు. మాజీ సర్పంచ్వనిగ%శీ%డ్ల అలేఖ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు వెళ్లే బస్సులను

### గులాబీ జెండా ఊపి ప్రారంభించిన..
### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ రజతోత్సవ సభకు వెళ్లే బస్సులను గులాబీ జెండా ఊపి ప్రారంభించారు.ఎంపీ రవిచంద్ర ఇల్లందు నియోజకవర్గం బయ్యారం సమీపాన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో నిండి ఉన్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ తదితర ప్రముఖులు "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జోహార్లు జోహార్లు అమరవీరులకు జోహార్లు"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# కారేపల్లి బీఆర్ఎస్ నాయకులతో
# ర్యాలీగా బయలుదేరిన..

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 /వైరా (అక్షరంన్యూస్)**
కారేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో ర్యాలీగా బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్లో నిర్వహించే వేడుకలలో భాగంగా, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి మండల కేంద్రంలో ర్యాలీగా బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేలాది మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు వరంగల్‌కు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, వివిధ విభాగాల కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఓ విశ్వవిద్యాలయం..
# సంఘం ద్వారా దేశానికి ఎంతో మంది నిష్ణాతులు..

**లౌకిక తత్వంపై మాట్లాడితే యూనివర్సిటీల నుంచి సస్పెన్షన్..**

**శ్రమజీవుల పక్షాన నిలిచేది ఎస్ఎఫ్ఐ**

**ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్**

**ముగిసిన ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలు**

**17 అంశాలపై తీర్మానాలు..**

**నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక ..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**



ఖమ్మం : ఎస్ఎఫ్ఐ ఓ విశ్వవిద్యాలయం లాంటిదని... ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్ అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై ఇది నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతోందని... సెక్యులరిజంపై మాట్లాడినందుకు స్కాలర్స్ ను యూనివర్సిటీల నుంచి బహిష్కరిస్తోందని చెప్పారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో మూడు రోజులు కొనసాగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు సభలో భాగంగా నితీష్ నారాయణ్ ముఖ్యోపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ విశ్వవిద్యాలయం లాంటిది. ... ఎలా జీవించాలో... ఎలాంటి వర్గ దృక్పథం కలిగి ఉండాలో.. నేర్పుతోందన్నారు. ధనిక, ఫ్యూడల్ భావజాలానికి వ్యతిరేకంగా శ్రమజీవుల పక్షాన ఈ సంఘం నిలబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. లౌకిక విధానంపై మాట్లాడినందుకు టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్లు వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ దేశానికి ఎంతోమంది నిష్ణాతులను ఇచ్చిందని తెలిపారు. జై భీమ్ చిత్ర ఇతివృత్తానికి సంబంధించిన జస్టిస్ చంద్రు ఎస్ఎఫ్ఐకి చెందిన వారే కావడం గర్వకారణం అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ ఎన్. రామ్ ఎస్ఎఫ్ఐ మొట్టమొదటి జాతీయ అధ్యక్షుడని తెలిపారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం దిశగా విద్యార్థుల దృక్పథం ఉండేలా ఎస్ఎఫ్ఐ కృషి సల్పాలన్నారు. త్యాగధనులు పుట్టిన గడ్డ ఖమ్మంలో మహాసభలు జరుగుతుండడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భూ పోరాట యోధుల గడ్డ ముదిగొండ అని.. ఖమ్మం చుట్టూ ఉద్యమాల చరిత్రే అల్లుకొని ఉందన్నారు. జాతీయ అధ్యక్షులు వీపీ సాను సంఘం నిర్మాణం పై మాట్లాడారు.

లి విద్యా కాషాయీకరణను వ్యతిరేకించాలి: కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు

విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుట్రలో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలో చివరి రోజు సౌహార్ద సందేశం ఇచ్చారు. విద్యారంగంలో జ్యోతిష్యం, మూఢ విశ్వాసాలను చొప్పించి పాఠ్యపుస్తకాలను మార్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల వెనకబడిన తరగతులకు చెందిన పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి సామాన్యులకు అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేటికీ విద్యాలయాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతోందన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ వివక్షతకు గురవుతున్నారన్నారు. కార్పొరేట్, మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడకుండా సామాజిక న్యాయం సాధించలేమన్నారు. సామాజిక ఉద్యమాల ద్వారానే కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొట్టగలమన్నారు. అణచివేత, దోపిడీ, వివక్ష ఏ రూపంలో ఉన్నా వాటిని అంతం చేయాలనే సంకల్పంతో విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాలకు విద్యార్థి లోకం బాసటగా నిలవాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కోయ చంద్రమోహన్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, సీఐటీయూ నాయకులు కల్లూరు మల్లేష్, ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు నాగేశ్వరరావు తదితరులు సౌహార్ద సందేశాలిచ్చారు. మహాసభల్లో మొత్తం 17 తీర్మానాలను ఆమోదించారు. చివరగా రాష్ట్ర



నూతన కమిటీని ఎన్నుకున్నారు. లి మహాసభ తీర్మానాలు...ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభ మొత్తం 17 తీర్మానాలను ఆమోదించింది. నూతన జాతీయ విద్యావిధానం-2020 రద్దు చేయాలి, విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి, తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచి రెగ్యులర్ గా ఇవ్వాలి, మైనార్టీ హాస్టల్ ను బలోపేతం చేయాలి, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి, సాంకేతిక విద్యకు నిధులు పెంచాలి, ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజులు అరికట్టాలి, తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలి, జిల్లాకో ఇంజనీరింగ్ కళాశాల, ప్రతినియోజక వర్గానికో పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలి, ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి, ప్రైవేట్ యూనివర్సిటీలను వెనక్కి తీసుకోవాలి, విద్యార్థినులపై దాదులు, అత్యాచారాలను అరికట్టాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి, విద్యాశాఖలో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి, ప్రతీ పీహెచ్‌డీ విద్యార్థికి ఫెలోషిప్ ఇవ్వాలి, విద్యారంగంలో మత విద్వేషాలు వ్యతిరేకించాలి తదితర తీర్మానాలను సభ ఆమోదించింది.

## రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 27:**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుండి బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించిన అనంతరం రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని గబ్బెట గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సమక్షంలో బి ఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మ%శీ% దల ఇన్చార్జీ వై. కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్. గూడ కిరణ్ కుమార్, మహిపాల్ రెడ్డి. తిప్పారపు భాస్కర్, సునీత, రమ్య,మధు, శ్రీకాంత్, కావటి యాదగిరి, మహమ్మద్ రంజాన్, ఉప్పలయ్య, రేసుకుమార్, శ్రీనివాస్, జిట్టే వీరస్వామి, కొడిదేటి శంకర్, ముప్పిడి శ్రీనివాస్. బాల్నే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 /తల్లాడ (అక్షరంన్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ మహాసభకు తల్లాడ మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీని తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ప్రారంభించారు. తల్లాడ మండల వ్యాప్తంగా బస్సులు, వ్యాన్లు, కార్లలో పార్టీ పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండాలను పట్టుకొని ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఈ రజతోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరగనున్నాయని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని తెలిపారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామం నుండి పార్టీ కార్యకర్తలు కార్లలో, బస్సుల్లో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మువ్వా మురళి, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసఫ్, కిషోర్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులైన భారతీయుల ఆత్మశాంతికై సంఘీభావ ర్యాలీ ని గాంధీచౌక్ గుండా పిఎస్ఆర్ రోడ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి అమాయకులైన భారతీయులకు ఆత్మశాంతికి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు , కల్వకుంట్ల గోపాలరావు , గెల్లా కృష్ణవేణి , మాడిశెట్టి మదన్మోహన్ , పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , వూటూరి లక్ష్మీ నరసింహరావు , బూర్లె పుల్లారావు , పాల్వాయి వేంకటేశ్వర రావు , కొణతం లక్ష్మీనారాయణ , కొంకిమళ్ళ మృత్యుంజయరావు , పసుమర్తి సాంబశివరావు , వీరవెల్లి రాజేష్ , సముద్రాల రాజేశ్వరి , కంది బండ వేణుగోపాల్ , వంగవీటి నవీన్ , ఓరుగంటి వెంకటేశ్ బాబు , వేంశెట్టి మోహన్ రావు , బిజ్జాల విశ్వనాథం , తేలుకుంట్ల ఓంకార్ , ఓలేటి రవికిరణ్ కుమార్ , షరాబు అజయ్ , బూర్లె లక్ష్మీనారాయణ , మేళ్లచెరువు కాంతారావు ,

## 30వ డివిజన్ లో ఉచితంగా పచ్చడి మామిడి కాయలు పంపిణీ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం మూడవ పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు 30వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివ కుమార్ వారి శ్రీమతి స్వాతి ఆధ్వర్యంలో ఉచితంగా పచ్చడి మామిడి కాయలను 950 కుటుంబాలకు పంపిని చేశారు . ఈ కార్యక్రమం లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీను , దారావత్ శివ , కమల వేణు , పిల్లలమరి సతీష్ , మహిళా యూత్ సభ్యులు స్పందన , కొత్త జ్యోతి , మమత , యామిని , శిరీష , ఉష , స్వప్న తదితరులు పాల్గొన్నారు .

## పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం..

**జిల్లా పిసిసి అబ్జర్వర్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావు**

**మొన్న జరిగిన ఎన్నికలలో ఖమ్మం జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించిన..**

**నాయకులకు, కార్యకర్తలకు , అభిమానులకు ధన్యవాదాలు తెలిపిన..**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులతో మరియు ముఖ్య నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావులు. ముందుగా రాష్ట్ర జాతీయ గీతాన్ని ఆలపించననైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని. తెలిపారు .గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆదివారం జిల్లా స్థాయి సమావేశంలో ,గ్రామశాఖ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసేవారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు. అనంతరం రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మన జిల్లా నుండి అత్యధిక స్థానాలు అందించిన శ్రేణులకు పేరు,పేరున దన్యవాదాలు తెలిపారు, అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ మన్నే సతీష్, రాష్ట్ర చేనేత, హస్త కళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర





గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొండపాటి వేంకటేశ్వరరావు,పి సి సి అదికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, సిటీ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజెండ్ల సాయికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, రాష్ట్ర ఓ బి సి నాయకులు హారికా నాయుడు మరియు పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నగర కార్పొరేటర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా గోల్డ్‌ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో పెట్టుబడుదారులంతా ఒక్కసారిగా పసిడి వైపు మొగ్గు చూపడంతో గోల్డ్ ధర రోజు రోజుకు పెరుగుతోంది.తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 83,360గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 89,850గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా– రూ.83,360, రూ.89,850
చెన్నై– రూ.83,360, రూ.89,850
బెంగళూరు– రూ.83,360, రూ.89,850
పుణె– రూ.రూ.83,370, రూ.89,900
అహ్మదాబాద్– రూ.83,410, రూ.89,900
భోపాల్– రూ.83,410, రూ.89,900
కోయంబత్తూర్– రూ.83,360, రూ.89,850
పట్నా– రూ.83,410, రూ.89,900
సూరత్– రూ.83,410, రూ.89,900
పుదుచ్చేరి– రూ.83,360, రూ.89,850

గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. ఈ క్రమంలో శుక్రవారం బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. పసిడి.వెండికి ) మార్కెట్లో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే పసిడి, వెండి ధరలు గత కొంత కాలం నుంచి పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది.

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో కేజీ వెండి దర రూ. 1,10,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,01,900కు చేరింది. ఆర్థిక రాజధాని ముంబైలో కేజీ రేటు రూ.1,01,900గా ఉంది. ఇక విజయవాడలో కేజీ ధర రూ.1,10,900గా ఉంది, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,10,900 వద్ద కొనసాగుతోంది.




## ఒడిదుడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతుండటంతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ (శుక్రవారం) ఒడిదుడుకుల మధ్య కొనసాగుతున్నాయి. మార్కెట్ ప్రారంభమైనప్పుడు ఫ్లాట్‌గా మొదలైనప్పటికీ కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 175 పాయింట్లు నష్టంతో 77,431 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ36 పాయింట్ల నష్టంతో 23,555 వద్ద కదలాడుతున్నాయి. అయితే, అనంతరం ఒక్కసారిగా నిఫ్టీ, సెన్సెక్స్, బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ లు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అయితే, ఒక్క యూఎస్ 30 ఇండెక్స్ మాత్రం పాజిటివ్ గా నడుస్తోంది. ఎస్అండ్‌పీ సూచీ 0.28 శాతం, డౌజోన్స్ 0.37 శాతం నష్టాల్లో ముగిశాయి. ఆసియా–పసిఫిక్ మార్కెట్లు నేడు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 2.41 శాతం, హాంకాంగ్ హాంగెసెంగ్ 0.90 శాతం నష్టంతో సాగుతున్నాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపర్లు నిన్న (గురువారం) పెద్దఎత్తున కొనుగోళ్లు జరిపారు. నిన్న ఒక్కరోజే భారీగా రూ.11,111 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు కూడా నికరంగా రూ.2,518 కోట్ల షేర్లు కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.54 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.59 వద్ద ఉంది.

## ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ పెంపు గురించి అధికారిక ప్రకటన



ఉగాది పండుగకు ముందే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త వచ్చింది. 2025 మార్చి 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో, కరువు భత్యంలో 2 శాతం పెంపుదలకి ఆమోదం లభించింది.ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. 2025 మార్చి 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఉద్యోగుల కరువు భత్యం(%ణూ%)లో 2 శాతం పెంపుదలకు ఆమోదం లభించింది. ఈ సవరణతో, కేంద్ర ఉద్యోగుల డీఏ 53% నుంచి 55%కి పెరిగింది. ఇది 8వ వేతన సంఘం అంచనా కంటే ముందు ఉద్యోగుల జీతం పెరుగుతుంది. దీనికి ముందు చివరిసారిగా జూలై 2024లో జీతాల పెంపు జరిగింది. అప్పుడు డీఏను 50% నుంచి 53%కి పెంచారు. కొత్త డీఏ ప్రకారం జీతం ఎంత పెరుగుతుంది.. క్రమంలో ఉద్యోగులకు డియర్నెస్ అలవెన్స్ పెంపుపై వారి వేతనంలో మార్పులు రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వివిధ వేతనాల్లో ఎలా మార్పులు వచ్చాయో ఇక్కడ తెలుసుకుందాం. రూ.50,000 జీతం ఉన్న వారికి 53% డీఏతో రూ.26,500 కరవు భత్యం లభిస్తుంది. 55% డీఏతో రూ. 27,500కి చేరుతుంది. అంటే రూ. 1,000 పెరుగుతుంది. రూ. 70,000 వేతనం ఉన్న వారికి 53% డీఏతో రూ. 37,100 కరవు భత్యం లభించగా, 55% డీఏతో రూ. 38,500 రానుంది. ఈ మార్పుతో రూ. 1,400 పెరుగుతుంది.78 నెలల తర్వాత ఈ మార్పు.. గత 6.6 సంవత్సరాల నుంచి డియర్నెస్ అలవెన్స్ ప్రతి సంవత్సరం 3% లేదా 4% పెరుగుతుండేది. కానీ ఈసారి 2% మాత్రమే పెరిగింది. ఇది చాలా అరుదని చెబుతున్నారు. 2018 ప్రారంభంలో 2% పెరిగిన తరువాత, 3% లేదా 4% పెరుగుదల సాధారణంగా కొనసాగింది. ఇది ఉద్యోగుల జీతాలలో కొంత మాత్రమే పెరుగుదలను చూపిస్తుంది. బకాయిలు 2 నెలల పాటు.. మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది. అలాంటప్పుడు, రెండు నెలల బకాయిలను కలిపి మార్చి నెల జీతంతో పాటు ఇస్తారు. జనవరి, ఫిబ్రవరి నెలలతో పాటు, మార్చి నెలకు సంబంధించిన కరువు భత్యాన్ని కూడా జీతంలో చేర్చి ఉద్యోగుల ఖాతాకు పంపిస్తారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మూల జీతం రూ. 19,000 ఉంటే, వారికి రూ. 10,070 డియర్‌నెస్ అలవెన్స్ లభిస్తుంది. ఇప్పుడు 2 శాతం పెరుగుదల తర్వాత, ఈ భత్యం రూ.10,450గా మారింది. డీఏ పెంపుదల వల్ల ఎవరికి ప్రయోజనం.. డీఏ అనేది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు పెరిగిన జీవన వ్యయం కారణంగా ఎదురయ్యే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి అందించే ముఖ్యమైన భత్యం. ద్రవ్యోల్బణం పెరిగే కొద్దీ జీతాలు వారి విలువను కోల్పోకుండా ఉంచడానికి డీఏ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పెంపు ప్రాథమిక జీతాలకు సంబంధించి 10 సంవత్సరాలకోసారి పే కమిషన్ నిర్ణయిస్తుంది. డీఏ కాలానుగుణంగా సర్దుబాటు చేస్తారు. దాంతో ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి ఎప్పటికప్పుడు మెరుగుపడుతుంది. డీఏ పెంపుదల ద్వారా ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు.




## కొత్తిమీర చట్నీ



కావలసిన పదార్థాలు: కొత్తిమీర తరుగు– కప్పు, పచ్చి మిర్చి– మూడు, వేరుశనగ పప్పు– స్పూను, అల్లం– కాస్త, వెల్లుల్లి– కాస్త, పుదీనా ఆకులు– అరకప్పు, పోపు గింజలు– స్పూను, నిమ్మరసం– స్పూను, ఉప్పు, నీళ్లు, నూనె– తగినంత.

తయారుచేసే విధానం: ముందుగా వేరుశనగపప్పు, పచ్చి మిర్చీ, అల్లం, వెల్లుల్లిని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమంలోనే కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం, నీళ్లు కలిపి రుబ్బాలి. దీన్ని ఓ గిన్నెలోకి తీసుకుని పోపు వేస్తే కొత్తిమీర చట్నీ రెడీ.

## క్యాప్సికమ్ పెరుగు పచ్చడి



కావలసిన పదార్థాలు
పెరుగు: పావు లీటరు, క్యాప్సికమ్: ఒకటి, నూనె: రెండు స్పూన్లు, పచ్చిమిర్చి: 2, పోపు గింజలుబీ అల్లం: ఉప్పుబీ పసుపు: తగినంత

తయారు చేసే విధానం: క్యాప్సికమ్‌ను సన్నగా తరగాలి. కడాయిలో నూనె కాగిన తరువాత ముక్కలు వేసి వేయించాలి. పెరుగులో నూరిన అల్లం పచ్చిమిర్చి, ఉప్పు వేసి కలపాలి. తర్వాత క్యాప్సికమ్ ముక్కలు కూడా కలిపి తిరగమోత వేస్తే క్యాప్సికమ్ పెరుగు పచ్చడి రెడీ.

## మీకు రాజపాయసం గురించి తెలుసా..
## దాన్ని ఎలా తయారు చేస్తారంటే..



ఆచార్య తిరుమల రామచంద్ర 'ధర్మదీక్ష'లో బుద్ధుడికి నైవేద్యంగా తినిపించేందుకు సుజాత తేనె కలిపిన పాయసాన్ని ఎలా వండిందో ఈ వాక్యాల్లో వివరించారు.ఆరుసార్లు మీగడ కట్టిన పాలను 'నిర్నీర పాచితపయః' అంటారు. అలా కాయటమే పాశ్చురైజేషన్ అంటే! పాలలో ఉండే చెడ్డ బ్యాక్టీరియాని నశింపచేసే ఉపాయం ఇది. బ్యాక్టీరియాలేని చిక్కని పాలతో కాచిన పాయసం అమీబియాసిస్ లాంటి జీర్ణకోశవ్యాధుల్లో కూడా తినదగినదిగా ఉంటుంది. క్షేమకుతూహలం అనే పాక శాస్త్ర గ్రంథంలో దీన్ని 'రాజ పాయసం' అని పిలిచారు.

ఆయుర్వేద గ్రంథాల్లో పాయస పరమాన్న స్యాత్ క్షీరకాపి తదుచ్యతేబ శుద్ధేర్థపక్వే దుగ్ధే తు ఘృతాక్తాస్తండులా న్పచేత్..." పాయసం, పరమాన్నం క్షీరిక (ఖీర్) ఇలా పిలిచే పాయసాన్ని వండటానికి పాలు సగం అయ్యే దాకా మరిగించాలని స్పష్టంగా పేర్కొన్నారు. శ్రీనాథుడు శృంగార నైషధంలో "అమృత రసోపమంబైన కమ్మని యానవాల పాయసము" అన్నాడు దీన్ని. వ్యాధులు కలిగించకుండా రుచిగా ఉండేలా ఆనవాలు అంటే ఆరుసార్లు పొంగులొచ్చేదాకా కాచిన పాలతో వండిన పాయసం అని! మనం ఒక పొంగు రానిచ్చి పాలు కాగాయనుకుంటున్నాం. అలా పక్వాపక్వంగా కాచిన పాలవలనే చాలామందికి పాలు సరిపడకపోవటం లాంటి ఇబ్బందులు కలుగుతున్నాయి. శ్రీనాథుడే కాశీ ఖండంలో "బంధుజనుల్ భుజియించి రన్న పూర్ణా దరహాసచంద్ర కిరణంబుల బోలెడు పాయసాన్నముల్" కాశీ అన్నపూర్ణాదేవి చంద్ర కిరణాల్లాంటి చిరునవ్వుతో పాయ సాన్నాన్ని వడ్డిస్తే బంధుజనులు భుజించినట్టు రాశాడు. బియ్యం లేదా బియ్యపు రవ్వని పాలకు 8వ వంతు తీసుకుని నేతితో దోరగా వేగించి ఈ పాలలో వేసి తగినంత తీపి కలిపి పాయసం వండాలి! బెల్లం లేదా పంచదారతో వండుకోవచ్చు. లేదా చల్లారిన తరువాత తేనె కలుపుకుంటే ఇంకా రుచికరంగా ఉంటుంది. ఇదీ రాజపాయసం అంటే! నిరపాయకరమైంది. అందరికీ మేలు చేస్తుంది. దీనికి దుర్జరా అంటే ఆలస్యంగా అరిగే స్వభావం ఉంది. వ్యాధి నుంచి కోలుకున్న వారికి, బలహీనులకు ఇది తక్షణ శక్తినిచ్చి కాపాడుతుంది. రక్తస్రావాన్ని ఆపుతుంది. రక్తనాళాల్లో బ్లాకులున్నవాళ్లు తప్ప అందరూ దీన్ని తినవచ్చు. షుగరు వ్యాధి ఉన్నవారు తీపి విషయంలో తగిన జాగ్రత్త తీసుకుంటే సరి!ఇందులో ఏలకులు, పచ్చకర్పూరం, జీడిపప్పు, బాదంపప్పు లాంటివి కలుపుకుంటే పోషక విలువలు పెరుగుతాయి. 1930 గాంధీజీ సత్యాగ్రహం సందర్భంగా గుంటూరు జిల్లా కావూరులో నెలకొల్పిన విన యాశ్రమం ప్రజలకు అనేక శిక్షణాతరగతులతో పాటు ఆంధ్రపత్రిక ద్వారా కొన్ని ఆరోగ్య చిట్కాలను అందించేది. 1936 మే 27 ఆంధ్రపత్రికలో పాయసం వండేందుకు కొన్ని మెళకువలను వినయాశ్రమం ఇలా సూచించింది:

పాలలో బియ్యాన్ని పోసి ఉడికించాలే గాని, ఉడికిన అన్నాన్ని వేసి పాయసం కాయ కూడదు. బియ్యంతో పాటే బెల్లం/చక్కెర వేసి ఉడికించటం మంచిదికాదు. దానివలన క్షీరాన్నం చలవచేసే స్వభావాన్ని కోల్పోతుంది. బెల్లాన్ని కరిగించి పానకంలా చేసి వడకట్టాలి. పాలలో బియ్యం పూర్తిగా అన్నంలా ఉడికాక అప్పుడు ఈ పానకాన్నికలిపి మరికొద్దిసేపు ఉడకనిస్తే పాయసం చలవ చేస్తుంది.పంచదార కన్నా బెల్లం, బెల్లం కన్నా తాటిబెల్లం మేలుచేసేవిగా ఉంటాయి.

కావలసిన పదార్థాలు: పాల కూర కట్ట– ఒకటి, టమాటా – 2, వేయించిన పల్లీలు– రెండు స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు – పది, అల్లం – కొద్దిగా, నువ్వులు – అర స్పూను, ఇంగువ – కాస్త, నూనె – రెండు స్పూన్లు, జీలకర్ర – అర స్పూను, ఉల్లి ముక్కలు – కప్పు, శనగ పిండి – రెండు స్పూన్లు, కారం – స్పూను, జీలకర్ర పొడి – అర స్పూను, లవంగాలు – అయిదు, పోపు గింజలు – స్పూను, గరం మసాలా – అర స్పూను.తయారుచేసే విధానం: రెండు టమాటాలు, పల్లీలు, వెల్లుల్లి, అల్లం, నువ్వుల్ని మిక్సీలో వేసుకుని ప్యూరీ చేసుకోవాలి. ఓ పాన్‌లో నూనె, ఇంగువ, పాలకూర చేర్చి మగ్గాక దించేసి పక్కన పెట్టాలి. వేరే బాణలిలో రెండు స్పూన్ల నూనెలో జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, వేయించాలి. ఇందులో ఉల్లినీ వేసి బంగారు రంగులోకి మారాక శనగ పిండిని కలపాలి. పసుపు, కారం, జీలకర్ర పొడి, ధనియాల పొడి, ఉప్పు కలిపి తక్కువ మంటమీద ఉడికించాలి. అంతా ఘుమఘుమ లాడుతుంటే టమాటా ప్యూర్యీని కలపాలి. అవసరమైతే కాస్త నీటిని కలపాలి. మగ్గిన పాలకూరనూ వేసి మూత పెట్టి, అయిదు నిమిషాల తరవాత పోపు పెడితే సరి.

దబేలి.. కావలసిన పదార్థాలు: పావ్ – 5, గ్రీన్ చట్నీ – అయిదు స్పూన్లు, చింతపండు చట్నీ – అయిదు స్పూన్లు, ఉల్లి ముక్కలు – అయిదు స్పూన్లు, ఉడికించిన ఆలు– అర కప్పు, కొత్తిమీర తరుగు – రెండు స్పూన్లు, దానిమ్మ గింజలు – రెండు స్పూన్లు, ఎండు కొబ్బరి – స్పూను, సేవ్ – 2 స్పూన్లు, ధనియాలు – స్పూను, జీలకర్ర, సోంపు, మిరియాలు, ఆవాలు – స్పూను, లవంగాలు – ఆరు, బే ఆకు – ఒకటి, ఆమ్‌చూర్, చక్కెర, పసుపు – రెండు స్పూన్లు, ఎండు మిర్చి – 3, బటర్, ఉప్పు, నూనె, నీళ్లు – తగినంత.

తయారుచేసే విధానం: పాన్‌లో ధనియాలు, జీలకర్ర, మిరియాలు, లవంగాలు, ఆవాలు, సోంపును వేయించాలి. ఎండు మిర్చి, కొబ్బరితో పాటు బిర్యానీ ఆకు కలపాలి. రెండు నిమిషాల తరవాత స్టవ్ కట్టేయాలి. చల్లారాక మిక్సీలో వేసి దబేలి మసాలా తయారుచేసుకోవాలి. ఓ బాణలిలో కాస్త నూనె వేసి, కాస్త చింతపండు చట్నీ, పావు కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. రెండు నిమిషాల తరవాత దబేలి మసాలాను కలపాలి. ఆలు ముద్దను కూడా చేర్చి నిమిషం తరవాత స్టవ్ కట్టేయాలి. దీన్నంతా ఓ ప్లేట్‌లోకి తీసుకోవాలి. పైన కొత్తిమీర తరుగు, సేవ్, దానిమ్మ గింజలు వేయాలి. పావును మధ్యలో కట్ చేసి ఓ వైపు గ్రీన్ చట్నీ, మరో వైపు చింత పండు చట్నీ వేసి మధ్యలో దబేలి మిక్సర్‌ను పెట్టి బటర్‌లో రెండు వైపులా దోరగా పావును కాలిస్తే గుజరాతీ దబేలీ సిద్ధం.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన షెడ్యూల్ విడుదల చేసిన కలెక్టర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన షెడ్యూలు జిల్లా జాయింట్ కలెక్టర్ రామగుండం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి విడుదల చేశారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన షెడ్యూల్:

ఏప్రిల్ 28 ఉ. 10.00 గం :యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ , గోదావరిఖని శాఖ,మేడిపల్లి లింగాపురం శాఖ, 8 ఇంక్ లైన్ కాలనీ శాఖ,

ఏప్రిల్ 29 ఉ. 10.00 గం :యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ,మార్కండేయ కాలనీ శాఖ, రమేష్ నగర్ శాఖ.ఏప్రిల్ 30 ఉ. 10.00 గం

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ , గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖ

బ్యాంక్ ఆఫ్ ఇండియా జ్యోతి నగర్ శాఖహెచ్ డి ఎఫ్ సి , రామగుండం శాఖఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , గోదావరిఖని శాఖ ఇండియన్ బ్యాంక్, ఐ సి ఐ సి సి బ్యాంక్, కె డి సి సి , యాక్సిస్ బ్యాంక్ తో పాటు

మిగిలిన అన్ని ఇతర బ్యాంకు శాఖలు.అభ్యర్థులు ఒరిజినల్ పాన్ , ఆధార్, ఆహార భద్రత కార్డు/ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో షెడ్యూలు ప్రకారం హాజరు కావాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), కమీషనర్(ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఒక ప్రకటన లో కోరారు.

## ధన్నూర్‌లో అంబెడ్కర్ జయంతి ఉత్సవాలు



మద్నూర్ / ఏప్రిల్ 27 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం ధన్నూర్ గ్రామంలో అంబెడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. జయంతి ఉత్సవాల్లలో అన్ని వర్గాల వారు పాల్గొనడం జరిగింది. జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది. అంబెడ్కర్ సూచించినటువంటి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. దేవిదాస్ పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామా నివాసి అయిన రావూరి సురేందర్ ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోవడం జరిగింది అలాగే కేశవాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఉన్నం వీరయ్య సతీమణి స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ అనా రోగ్య కారణంతో శనివారం ఉదయం 6 గంటలకు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు తాటికొండ కిరణ్ సిరిగద్దె ఉపేందర్ మరియు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పప్పుల పెద్ద బిక్షం పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం :మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పప్పుల పెద్ద బిక్షం గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు గౌతమి విద్యాసంస్థల అధినేత కంపాటి బాబురావు సిపిఎం మండల నాయకులు పప్పుల ప్రసాద్ సిపిఎం గ్రామ మాజీ కార్యదర్శి పప్పులు ఉపేందర్ కాంగ్రెస్ మండల నాయకులు పప్పుల నాగేశ్వరరావు పప్పుల బిక్షం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు మృతునికి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు పప్పుల సుధాకర్ పప్పుల ఉదయ్ కమల్ పప్పులు జాన్ కుమార్ పప్పుల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్‌లో బహిరంగ సభకు తరలి వెళ్తున బస్సును జండా ఊపి ప్రారంభించిన వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27/వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం సోమవారం గ్రామంలో బిఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంగా జండా ఆవిష్కరించి, వరంగల్ ఎలుకతుర్తిలో బీఆర్ఎస్ రజచోత్సవ మహాసభకు తరలి వెళ్తున్న నాయకులు కార్యకర్తల బస్సును జండా ఊపి ప్రారంభించిన వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ మదన్ లాల.



## జిల్లా ఆర్టిఏ మెంబర్‌గా నియమితులైన గజ్జెల్లి వెంకన్నకి ఘన సన్మానం





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ మధుర నగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చే జిల్లా ఆర్టిఏ మెంబర్ గా నియమితులైన గజ్జెల్లి వెంకన్న ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమతం రామకృష్ణ తో పాటు సీనియర్ జర్నలిస్ట్ షాడో న్యూస్ మీడియా సీఈవో అడపాల నాగేంధర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జనరల్ సెక్రెటరీ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ ఓబీసీ సెల్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులు మాదారపు హరినాథ్ ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు తూముల నాగభూషణం ఐక్యవేదిక ఖమ్మం పట్టణ గౌరవాధ్యక్షులు రాస మల్ల నరసింహ రావు నాయి బ్రాహ్మణసేవా సంఘం సీనియర్ నాయకులు ఆలేటి వెంకటప్పయ్య ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ప్రధాన కార్యదర్శి సింగారపు కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాస మల్ల జానీ దేశాయి ప్రభాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయింది..

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ : భారాస అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. భారాస రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో కేసీఆర్ చేసిన ప్రసంగంపై పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తీరును తప్పుబట్టారు.“గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు.కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు. గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. భారాస సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది” అని శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## యార్లగడ్డ పిచ్చయ్య కి నివాళులర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)

ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్లగర్ల హనుమంతరావు తండ్రి గారైన యర్లగర్ల పిచ్చయ్య అనారోగ్య కారణాలతో మరణించారు.. వి వెంకటాయ పాలెం వారి ఇంటి వద్దకు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య వెళ్ళి వారి భౌతిక దేహమును పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.నివాళులు అర్పించిన వారిలో ముడుముంతల గంగరాజు, గంగాధర్, తదితరులు ఉన్నారు.. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్లగర్ల హానుమంతురావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



# లో బీపీ ఉందా..?




**అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!**

ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు. లో బీపీ సమస్య ఉంటే కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని, కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి. దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా డీ హైడ్రేషన్ బారిన పడతారు. ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### కారణాలు ఇవే..

కొందరు రోజంతా ఎలాంటి పనిచేయకుండా బద్ధకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చుని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు. అలాగే నిద్ర కూడా ఎక్కువగా పోతుంటారు. అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భంతో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి. గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది. దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల బీపీ తగ్గుతుంది. అయితే ఎలాంటి లక్షణాలు లేకుండా లో బీపీ ఉంటే కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఏవైనా లక్షణాలు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

### లక్షణాలు..

వయస్సు మీద పడడం, గుండె సంబంధిత సమస్యలు ఉండడం, గుండె సాధారణం కన్నా తక్కువ వేగంగా కొట్టుకోవడం, హార్ట్ ఫెయిల్యూర్ అవడం, థైరాయిడ్ సమస్యలు, షుగర్ లెవల్స్ పడిపోవడం, పోషకాహార లోపం వంటి కారణాల వల్ల కూడా లోబీపీ వస్తుంది. లోబీపీ వచ్చినప్పుడు కొందరిలో లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో లక్షణాలు కనిపిస్తాయి. లో బీపీ ఉన్నవారిలో తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి స్పృహ కోల్పోతున్నట్లు అవుతుంది. కంటి చూపు మసకగా మారుతుంది. తీవ్రమైన అలసట, నీరసం వస్తాయి. వికారంగా ఉంటుంది. చేసే పనిమీద ధ్యాస పెట్టడం కష్టంగా మారుతుంది. ఆందోళన, కంగారు ఉంటాయి. శరీరం చల్లగా మారుతుంది. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ బీపీ తక్కువగా ఉంటే మాత్రం కచ్చితంగా చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది.

### తీసుకోవాల్సిన ఆహారం..

లో బీపీ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాలి. అలాగే పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. హైబీపీ మాదిరిగా లోబీపీ మరీ అత్యంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా లక్షణాలు తరచూ కనిపిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు. ఇక లో బీపీ ఉన్నవారు సోడియం ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కాస్త ఉప్పు వేసి వేయించిన పల్లీలు, బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు వంటివి తినాలి. అలాగే ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సముద్రపు ఉప్పు లేదా హిమాలయన్ సాల్ట్‌ను ఉపయోగించాలి. నీళ్లను ఎక్కువగా తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే కొబ్బరి నీళ్లను సేవించాలి. పండ్ల రసాలను తాగుతున్నా ఫలితం ఉంటుంది. మోతాదులో టీ, కాఫీలను తాగవచ్చు. డార్క్ చాకొలెట్‌లను తింటే వాటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ బీపీని కంట్రోల్ చేస్తాయి. ఇలా లో బీపీ ఉన్నవారు పలు జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

# మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు..

**ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా..?**

వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.



### షుగర్ పూర్తిగా మాయం..

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

### చర్మ సమస్యలకు..

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15–20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

### జుట్టు పెరిగేందుకు..

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# మన ఇంటి పెరట్లో ఉండే పూల మొక్క ఇది..

**తక్కువగా అంచనా వేయకండి..!**



**చాలా మంది తమ ఇంటి పెరట్లో లేదా కుండీల్లో, ఇంటి లోపల అనేక పూల మొక్కలను పెంచుతుంటారు. పూల మొక్కలు ఎంతో ఆకర్షణీయంగా ఉండడమే కాదు, ఇంటికి చక్కని ఆకర్షణీయతను తీసుకువస్తాయి. కనుకనే చాలా మంది తమ ఇండ్లలో రకరకాల పూల మొక్కలను పెంచుతుంటారు. అలాంటి పూల మొక్కల్లో బిళ్ల గన్నేరు కూడా ఒకటి. ఇది రెండు రకాల పువ్వులను కలిగి ఉంటుంది. పింక్ లేదా తెలుపు రంగులో ఉండే పూలను పూస్తుంది. ఈ రెండు రకాల మొక్కలను చాలా మంది ఇండ్లలో పెంచుతుంటారు. అయితే కేవలం అందం కోసమే కాదు, ఆరోగ్యానికి కూడా బిళ్ల గన్నేరు ఎంతగానో పనిచేస్తుంది. ఈ మొక్క పువ్వులు, ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. వీటి గురించి చాలా మందికి తెలియదు.**

### గాయాలు, పుండ్లకు..

బిళ్ల గన్నేరు మొక్క ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు ఈ మొక్క ఆకులు, పువ్వులను ఉపయోగిస్తారు. పలు ఔషధాల తయారీలోనూ వీటిని వాడుతారు. బిళ్ల గన్నేరు మొక్కనే పెరి వింకిల్ అని లేదా వింకా రోసియా అని కూడా పిలుస్తారు. హిందీలో దీన్ని సదా బహార్ అని అంటారు. అంటే ఎల్లప్పుడూ పువ్వులను పూస్తుందని అర్థం. బిళ్ల గన్నేరు మొక్క గాయాలు, పుండ్లను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఈ మొక్కకు చెందిన ఆకులను తీసుకుని వాటిని కాస్త పసుపుతో కలిపి మెత్తగా నూరి ఆ మిశ్రమాన్ని గాయాలు లేదా పుండ్లపై వేసి రోజూ కట్టు కడుతుండాలి. దీంతో అవి త్వరగా మానుతాయి. ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది.

### షుగర్ ఉన్నవారికి..

మధుమేహం ఉన్నవారికి బిళ్ల గన్నేరు మొక్కలు ఎంతో మేలు చేస్తాయి. ఈ మొక్క వేర్లను తీసుకుని వాటిని శుభ్రంగా కడిగి వాటిని నీడలో ఎండబెట్టాలి. తరువాత పొడి చేయాలి. దీన్ని చిటికెడు మోతాదులో తీసుకుని ఒక టీస్పూన్ తేనె కలిపి రోజూ 2 సార్లు ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు తీసుకోవాలి. ఇలా చేస్తుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు కూడా ఈ మొక్కను ఉపయోగించవచ్చు. బిళ్ల గన్నేరు మొక్క ఆకులను 5 తీసుకుని వాటి నుంచి రసం తీయాలి. దీన్ని 2 నుంచి 3 ఎంఎల్ మోతాదులో రోజూ ఉదయాన్నే పరగడుపునే తీసుకోవాలి. ఇలా చేస్తుంటే హైబీపీ తగ్గుతుంది. బీపీ మరీ అధికంగా ఉంటే దీన్ని రాత్రి పూట నిద్రకు ముందు కూడా తీసుకోవచ్చు. దీంతో రక్త సరఫరా కూడా మెరుగు పడుతుంది.

### స్త్రీల సమస్యలకు..

స్త్రీలలో రుతు సమయంలో వచ్చే నొప్పులను తగ్గించడంలో బిళ్ల గన్నేరు ఆకులు ఎంతో ఉపయోగపడతాయి. ఈ ఆకులను తీసుకుని నీటిలో వేసి మరిగించి కషాయంలా తయారు చేయాలి. కప్పు నీళ్లు అయితే అర కప్పు అయ్యే వరకు కషాయం తయారు చేయాలి. దీన్ని రోజూ పరగడుపునే 3 నెలల పాటు తీసుకోవాలి. ఇలా చేస్తుంటే స్త్రీలలో రుతుక్రమం సరిగ్గా అవుతుంది. రుతు సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తీవ్ర రక్త స్రావం తగ్గుతుంది. హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. బిళ్ల గన్నేరు పువ్వులు, దానిమ్మ పువ్వుల నుంచి రసాన్ని తీసి వాటిని కలిపి ఆ రసాన్ని 1 లేదా 2 చుక్కల చొప్పున ముక్కులో వేస్తుంటే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ మిశ్రమాన్ని చిగుళ్లపై వేస్తే చిగుళ్ల నుంచి కారే రక్తస్రావం తగ్గుతుంది. నోట్లో పుండ్లు, పొక్కులను కూడా ఈ మిశ్రమం తగ్గిస్తుంది. ఇలా బిళ్ల గన్నేరు మొక్కతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# సర్వ రోగ నివారిణి.. తిప్పతీగ..

**మన చుట్టూ పరిసరాల్లోనే ఈ మొక్క పెరుగుతుంది..!**

మన చుట్టూ పరిసరాల్లో తీగ జాతికి చెందిన మొక్కలను మనం చాలానే చూస్తుంటాం. అయితే వాటిల్లో కొన్ని ఔషధ గుణాలు ఉండే మొక్కలు కూడా ఉంటాయి. వాటి గురించి చాలా మందికి తెలియదు. అలాంటి తీగ జాతికి చెందిన ఔషధ మొక్కల్లో తిప్పతీగ కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగుతుంది. కానీ దీన్ని చాలా మంది అంతగా గమనించి ఉండరు. ఈ మొక్క వెడల్పైన ఆకులను కలిగి ఉంటుంది. తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తు పట్టవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మొక్క ఎక్కువగా కనిపిస్తుంది. తిప్పతీగకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. దీన్ని అనేక ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. తిప్పతీగను ఉపయోగించి అనేక వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు.

### డయాబెటిస్ ఉన్నవారికి వరం..

ఒక టీస్పూన్ మోతాదులో తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు సేవిస్తుండాలి. ఇలా చేస్తుంటే కొద్ది రోజుల్లోనే షుగర్ లెవల్స్ పూర్తిగా తగ్గిపోతాయి. డయాబెటిస్ పూర్తిగా అదుపులోకి వస్తుంది. మధుమేహం ఉన్నవారికి తిప్పతీగ ఎంతో మేలు చేస్తుంది. తిప్పతీగను మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇది చాలా త్వరగా పెరుగుతుంది. తిప్పతీగ ఆకులను ఎప్పటికప్పుడు సేకరించి జ్యూస్ చేసుకుని తాగితే మేలు జరుగుతుంది. తిప్పతీగ జ్యూస్‌ను అర టీస్పూన్ మోతాదులో రోజుకు 2 సార్లు భోజనం చేసిన అనంతరం ఉదయం, సాయంత్రం సేవిస్తుండాలి. దీంతో జ్వరం తగ్గుతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గిపోయి మళ్లీ యాక్టివ్‌గా మారుతారు.

### ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..

ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించే శక్తి తిప్పతీగకు ఉంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. కనుక తిప్పతీగ అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించగలదు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి బయట పడవచ్చు. అంటు రోగాలు మన దరి చేరకుండా ఉంటాయి. తిప్పతీగ జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి ఉండదు. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట సైతం తగ్గిపోతుంది.

### జాగ్రత్త అవసరం..

తిప్పతీగ జ్యూస్‌ను పావు టీస్పూన్ మోతాదులో రోజూ రాత్రి పూట నిద్రకు ముందు సేవిస్తుండాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా తిప్పతీగ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. అయితే తిప్పతీగ మనకు ప్రకృతిలో సహజంగానే లభిస్తుంది. కనుక దీని జ్యూస్‌ను కొనాల్సిన పనిలేదు. ఈ మొక్క అందుబాటులో లేదు అనుకున్న వారు దీని జ్యూస్‌ను కొని ఉపయోగించవచ్చు. అలాగే తిప్పతీగ ఆకుల పొడి కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది.

# విచారణకు సమయం కావాలి .. మహేష్ రిక్వెస్ట్



సాయి సూర్య, సురానా కేసుకు సంబంధించి ఈడీ అధికారులు సూపర్ స్టార్ మహేష్ బాబుకు నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నెల 28వ తేదీన ఈడీ ఎదుట హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆ నోటీసుల ప్రకారం మహేష్ బాబు సోమవారం ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మహేష్ బాబు ఈడీ అధికారులకు ఓ విజ్ఞప్తి చేశారు. సినిమా షూటింగ్ కారణంగా తాను విచారణకు హాజరు కాలేనని స్పష్టం చేశారు. మరో తేదీ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీ అధికారులకు ఓ మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈడీ అధికారులు మహేష్ బాబు విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని సమయం ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. వివిధ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన కేసులో రియల్ఎస్టేట్ సంస్థ సురానా గ్రూప్, దాని అనుబంధ సంస్థలు- సాయిసూర్య డెవలపర్స్, ఆర్యవన్ ఎనర్జీలపై చెన్నైవిభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించారు. సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌తో పాటు ఇండస్ట్రీస్ ఎండీ నరేంద్ర ఇంట్లో కూడా సోదాలు చేశారు. భారీగా నగదు .. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సురానా గ్రూపు పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. సురానా అనుబంధ కంపెనీ సాయి సూర్య డెవలపర్స్ సతీష్ ఇంట్లో కూడా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రమోషన్స్ కింద సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్, సాయి సూర్య డెవలపర్స్ కంపెనీల నుండి మహేష్ బాబు పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రూ. 3.4 కోట్ల నగదు, రూ. 2.5 కోట్లు ఆర్‌టీజీఎస్ ద్వారా.. మొత్తం రూ. 5.9 కోట్లు తీసుకున్నారని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే మహేష్‌కు ఈడీ అధికారులు నోటీసులు పంపారు. ఏప్రిల్ 28వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు.


# నేనూ మనిషినే కదా.. కాస్త అర్థం చేసుకోవాలి



శ్రుతీహాసన్ మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్. నటిగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా, సింగర్‌గా చక్కని గుర్తింపు తెచ్చుకుంది. అలాగు ముక్కుసూటి మనిషి కూడా. ఎదుటి వ్యక్తి ఎవరైనా ఉన్నది ఉన్నట్టు మాట్లాడుతుంది. ఇటీవల శ్రుతిహాసన్ ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. తన గత ప్రేమ కథలను బయట పెట్టారు. "జీవితంలో ఇలాంటి పని ఎందుకు చేశానా.. అని బాధపడిన సందర్భాలు పెద్దగా ఏమీ లేవు. కానీ, నాకెంతో ఇష్టమైన వారిని కొన్నిసార్లు బాధపెట్టాను. అనుకోకుండా అది జరిగినప్పటికీ.. అలా చేయకుండా ఉండాల్సిందనే భావన ఎప్పటికీ ఉంటుంది. జీవితాంతం వారికి క్షమాపణలు చెబుతూనే ఉంటా. జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక విఫల ప్రేమ గాథ ఉంటుంది. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు అర్థం చేసుకుంటాం. నాక్కూడా అలాంటి బ్రేకప్ స్టోరీలు ఉన్నాయి. బ్రేకప్ అయ్యాక దాని గురించి ఎక్కువగా ఆలోచించకుండా ఉంటా. నా లవ్‌స్టోరీలను ఉద్దేశించి చాలామంది మాట్లాడుతుంటారు. 'ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్' అని అడుగుతుంటారు. వాళ్లకు అర్థం కాని విషయం ఏమిటంటే.. వారి దృష్టిలో అది కేవలం నంబర్ మాత్రమే.. కానీ, నాకు అలా కాదు. నేను కోరుకున్న ప్రేమను పొందడంలో ప్రతిసారీ ఫెయిల్ అయ్యానని అర్థం. అది నన్ను బాధ పెడుతుంది.

ఎందుకంటే నేనూ మనిషినే కదా. బ్రేకప్ అయినంత మాత్రాన ఆ వ్యక్తిని నేను తప్పుపట్టను. మనిషిలో మార్పు సహజం. రిలేషన్‌షిప్‌లో నేను నిజాయతీగా ఉంటాను" అని అన్నారు. తనకు ఎదురైన అవమానాల గురించి చెబుతూ "కెరీర్ ఆరంభంలో నేను నటించిన సినిమాలు పరాజయం అందుకున్నాయి. తెలుగులో 'గబ్బర్‌సింగ్'కు ముందు నటించిన రెండు చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి. దాంతో దురదృష్టవంతురాలనే ట్యాగ్ వేశారు. కానీ, నాకు అర్థం కాని విషయం ఏమిటంటే.. ఆ రెండు చిత్రాల్లో హీరో సిద్ధార్థ్. అతడిని మాత్రం ఏమీ అనలేదు. హరీశ్ శంకర్ వల్ల నా కెరీర్ మారింది. 'గబ్బర్‌సింగ్'తో నేను విజయాన్ని అందుకున్నా. వరుస అవకాశాలు తలుపు తట్టాయి. ఎక్కువ సినిమాల్లో యాక్ట్ చేయకపోవడాన్ని కూడా కొంతమంది తప్పుగా చూస్తారు. నా మనసుకు నచ్చిన సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నాను" అని అన్నారు.

# ప్రాధాన్యమున్న పాత్ర నాది



'నా క్యారెక్టర్ పేరు మృదుల. అర్జున్ సర్కార్ పాత్రకు భిన్నంగా ఉంటుంది. ఎంతో ప్రాధాన్యమున్న పాత్ర నాది. నిజానికి ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో హీరోయిన్ పాత్రకు అంత ప్రాధాన్యం ఉండదు. దర్శకుడు శైలేష్ కొలను చాలా తెలివైన రచయిత. మీరు 'హిట్', 'హిట్-2' సినిమాలు గమనిస్తే ఒక్కో సినిమాకి హీరోయిన్ క్యారెక్టరైజేషన్‌లో ప్రాధాన్యం పెరుగుతుంది' అని అన్నారు కథానాయిక శ్రీనిధి శెట్టి. నాని, శ్రీనిధి జంటగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. వాల్ పోస్టర్ సినిమా, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న విడుదలవుతోంది. ఈ సందర్భంగా శ్రీనిధి మీడియాతో మాట్లాడుతూ 'నానితో పనిచేయడం ఓ అద్భుతమైన అనుభవం. ఈ సినిమాలో నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పాను. ఓ కన్నడ అమ్మాయిలా కాకుండా తెలుగు అమ్మాయిలానే డబ్బింగ్ చెప్పా. దర్శకుడు సినిమాను చక్కగా తెరకెక్కించారు. మిక్కీ జే మేయర్ అద్భుతమైన సంగీతం అందించారు. మొదటి పాట ప్రేమ వెల్లువ సూపర్ హిట్ అయింది. అలాగే అనిరుధ్ పాడిన పాట కూడా ఆదరణ పొందుతోంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది' అని తెలిపారు.

# ఎత్తు సమస్యతో చాలా బాధ వేసేది..

### సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్

ఇటీవల వెంకటేష్ ప్రధాన పాత్రలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇందులో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్‌లు కథానాయికలుగా నటించి అలరించారు. ఈ సినిమాతో మీనాక్షికి మంచి పేరు వచ్చింది. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత హిట్ 2 సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. పలు ఇంటర్వ్యూలలో ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది.

ఇటీవల ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభం గురించి, తన బాల్యం గురించి పలు ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసింది మీనాక్షి చౌదరి. చిన్నతనంలో ఇతరులతో మాట్లాడేందుకు చాలా ఇబ్బంది పడేదానిని అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ కాలేజ్ రోజుల్లోనే నా ఎత్తు 6.2 ఉండేది. దాంతో చాలా మంది అమ్మాయిలతో పోల్చితే నేను చాలా ఎత్తుగా ఉండేదాన్ని. అందుకు నాకు చాలా మంది డిస్టెన్స్ మెయింటైన్ చేసేవారు. అప్పటలో నా ఎత్తు నాకు సమస్యగా మారేది. చాలా బాధ కూడా అనిపించింది. ఇక ఆర్మీ ఆఫీసర్ అయిన మా నాన్నకు ఆ విషయం గురించి చెప్తే నీ సమస్యను నువ్వే పరిస్కరించుకోవాలని సూచించారు.ఆ సమయంలో ఎక్కువగా బుక్స్‌ని స్నేహితుల మాదిరి చూశాను. బుక్స్ చదవడంతో పాటు అందాల పోటీల్లో పాల్గొన్నాను. ఆటలపై కూడా ఆసక్తి కలిగింది. ఇండస్ట్రీలో వచ్చిన ప్రతి ఆఫర్ సద్వినియోగం చేసుకున్నాను. సాధ్యం అయినంత వరకు కష్టపడి సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నించాను. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమా కారణంగానే నాకు ఖిలాడీ సినిమాలో నటించే అవకాశం దక్కింది. కనుక ఇండస్ట్రీలో ప్రతి చిన్న ఆఫర్ కూడా కచ్చితంగా ముందు ముందు కెరీర్ నిలదొక్కుకునేందుకు సహాయపడుతుందని నేను భావిస్తున్నాం. సీనియర్ హీరోలతో నటించడానికి నాకు ఎలాంటి సమస్యలేదు. అది ఒక జోనర్‌గా భావిస్తాను అని మీనాక్షి పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడు నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే.

## డ్రగ్స్ కేసు.. ఇద్దరు మలయాళ దర్శకులు అరెస్ట్



డ్రగ్స్ వినియోగం ఆరోపణలతో మలయాళ చిత్రపరిశ్రమ కొన్ని రోజులుగా వార్తల్లో ఉన్న విషయం తెలిసింది. డ్రగ్స్ తీసుకుంటున్నారనే ఆరోపణలతో ఇప్పటికే నటుడు షైన్ టామ్ చాకోను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే! తాజాగా ఇదే పరిశ్రమకు చెందిన మరో ఇద్దరు దర్శకులను ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. దర్శకులు ఖలీద్ రెహమాన్, అష్రఫ్ హంజాతోపాటు వారి స్నేహితుడు షలీఫ్‌ను కొచ్చిన్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దర్శకుల అపార్ట్‌మెంట్‌లో శనివారం అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. కొద్ది మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను ఆరెస్ట్ చేశారు."ఈ ముగ్గురు వ్యక్తులు కొన్నేళ్లగా గంజాయి తీసుకుంటున్నారని ప్రాథమిక విచారణలో తేలింది. సినిమాకు సంబంధించిన చర్చల్లో భాగంగా వారంతా ఒకే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. మత్తుపదార్థాలను వారికి ఎవరు సప్లై చేస్తున్నారనే విషయంపైనా విచారణ చేస్తున్నాం" అని అధికారులు చెప్పారు.

## అనిల్ రావిపూడి సినిమా విలన్ ఎవరంటే..



చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో విలన్‌గా యువ హీరో కార్తికేయ నటిస్తున్నాడన్నది టాక్. 'గాడ్ ఫాదర్'లోనూ చిరు ఇలాంటి ప్రయత్నమే చేశాడు. ఆ సినిమాలో సత్యదేవ్ విలన్‌గా నటించాడు. చిరుకి సత్యదేవ్ పెద్ద అభిమాని. కాబట్టి సత్యదేవ్‌కి ఆ రూపంలో ఓ ఫ్యాన్ బోయ్ మూమెంట్ ఇచ్చారు చిరంజీవి. అనిల్ రావిపూడి సినిమా విషయానికొస్తే.. కార్తికేయ కూడా చిరంజీవికి వీరాభిమానే. ఈ విషయం చాలా సందర్భాల్లో చెప్పాడు. ఓ స్టేజ్‌పై చిరు పాటకు ఆయన ముందే స్టెప్పులు వేసి, ఆయన మరింత దగ్గరయ్యాడు. అందుకే చిరు సినిమాలో కార్తికేయ విలన్ అనేసరికి ఇంట్రస్ట్ క్రియేట్ అయింది. ఈ విషయంలో టీమ్ సైలెంట్‌గా ఉంది. 'కార్తికేయ చేస్తున్నాడు' అని ఎక్కడా అనలేదు. 'చేయట్లేదు' అని తెలపలేదు. చిత్రబృందమే ఈ విషయాన్ని కావాలని లీక్ చేసిందేమో అని టాక్ నడుస్తోంది. తమ మనసులో మాటని మీడియాకు లీక్ చేసి, ఆ తరవాత వచ్చే రియాక్షన్ చూసి అప్పుడు నిర్ణయం తీసుకోవడం కొన్ని సినిమాలకు జరుగుతూ ఉంటుంది. అలా ఈ ఆప్షన్‌ని బయటకు తీసుకొచ్చారేమోనని టాక్ నడుస్తోంది. మరోవైపు ఈ చిత్ర బృందం కార్తికేయను సంప్రదించలేదని సమాచారం. ఇంతకు ముందు తమిళంలో అజిత్ సినిమాలో కార్తికేయ నటించి మంచి గుర్తింపు పొందారు. ఆ తర్వాత నాని 'గ్యాంగ్ లీడర్'లోనూ విలన్‌గా నటించారు కార్తికేయ. చిరుతో సినిమాగానీ ఓకే అయితే.. ఇక కార్తికేయ కెరీర్ సెటిలైపోయినట్టే అని టాక్ నడుస్తోంది.

## ఆసక్తికరంగా సమంత 'శుభం' ట్రైలర్




హీరోయిన్ సమంత నిర్మాతగా వ్యవహరి ంచిన మొదటి చిత్రం 'శుభం' . సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మే 9న ఈ సినిమా విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే తాజాగా 'శుభం' ట్రైలర్‌ను సమంత షేర్ చేసింది. ముగ్గురు స్నేహితుల జీవిత కథగా ఈ సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. వాళ్ల భార్యలు సీరియల్‌కు అలవాటు పడటం.. ఆ తర్వాత దెయ్యాలు పట్టడం వంటి సన్నివేశాలతో సిద్ధమైన ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా ఉంది.

## పాకిస్థాన్‌కు ఆ రోజు ముందుంది..



భారత్‌పై దాడులకు పాల్పడుతున్న పాకిస్థాన్‌పై ఆ దేశ ప్రజలే తిరగబడే రోజులు రానున్నాయన్నారు హీరో విజయ్ దేవరకొండ. పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. కశ్మీర్ భారతదేశానిదే అని నినదించారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో వస్తున్న చిత్రమిది. పూజా హెగ్డే కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ద్వారా మే 1న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ వేడుకలో విజయ్ దేవరకొండ, సూర్య పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు నివాళులు అర్పించారు.

### కశ్మీర్లో దురాగతాలకు కారణం..

"పహల్గాంలో జరిగిన ఘటన ఎంతో బాధాకరం. మీ బాధను దగ్గరుండి పంచుకోలేకపోయినా, మేమూ దాన్ని అనుభవిస్తున్నాం. చదువు లేకపోవడమే కశ్మీర్‌లో జరుగుతున్న దురాగతాలకు కారణం. వాళ్లందరికీ చదువు చెప్పించి, బ్రెయిన్‌వాష్ కాకుండా ఉండేలా శిక్షణ ఇవ్వాలి. ఇలాంటి చర్యల వల్ల ఏం సాధిస్తారో తెలియదు. కశ్మీర్ ఇండియాదే. వాళ్ళు మనవాళ్లే.రెండేళ్ల కిందట అక్కడ షూటింగ్‌కు వెళ్లా. చక్కగా చూసుకున్నారు. పాకిస్థాన్‌లో నీళ్లు, కరెంట్ లేక ఇబ్బంది పడుతుంటే, వాటి సంగతి చూసుకోకుండా ఇక్కడకు వచ్చి ఏం చేయాలనుకుంటున్నారో అర్థం కావటం లేదు. పాకిస్థాన్‌పై ఇండియా దాడి చేయాల్సిన అవసరం లేదు. కొన్ని రోజులు పోతే, ఆ దేశ ప్రజలే అక్కడి ప్రభుత్వంపై దాడి చేస్తారు. మనమంతా ఒక్కటిగా కలిసి ఉండాలి. ఎదుటి వ్యక్తిని ప్రేమించటం నేర్చుకోవాలి. మనం జీవితంలో ముందుకు వెళ్లాంటే అందుకు తాళం చెవి చదువు ఒక్కటే. మనం, మన తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నప్పుడే దేశం కూడా ముందుకు వెళ్తుంది" అన్నారు. సూర్య గురించి మాట్లాడుతూ "సూర్యలా విభిన్నమైన జానర్లు చేయడానికి.. ప్రయోగాత్మక పాత్రలు పోషించడానికి చాలా ధైర్యం కావాలి. నేను నటుణ్ని అవ్వాలనుకుంటున్న రోజుల్లో కచ్చితంగా కలవాలనుకున్న హీరో సూర్య. దానికోసం రకరకాల ప్రయత్నాలు చేసినా కానీ కుదర్లేదు. అలాంటిది ఇన్నేళ్ల తర్వాత ఈ వేదికపై తనని ఇలా కలుసుకుని.. నా జ్ఞాపకాల్ని పంచుకోవడం ఎంతో ప్రత్యేకంగా ఉంది. సినిమాలు హిట్టవుతుంటాయి.. ఫ్లాప్ అవుతుంటాయి. కానీ, తెరపై సూర్య నటన చూసినప్పుడల్లా.. అది అందరిలో ఓ ఇన్స్‌పిరేషన్ ఇస్తుంది. 'రెట్రో'తో కచ్చితంగా ఓ అద్భుతమైన షో చూపించనున్నారు" అన్నారు.

## సూర్య - వెంకీ అట్లూరి.. క్లారిటీ వచ్చేసింది



తమిళ హీరో సూర్య తెలుగులో స్ట్రెయిట్ సినిమా చేయాలని చాలా కాలంగా ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన ఎన్నో కథలు విన్నారు. ఎట్టకేలకు కథ సెట్ అయింది. తెలుగులో స్ట్రెయిట్ సినిమాకు సై అన్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఆయన ఈ చిత్రాన్ని చేయనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించనున్నట్లు సూర్య శనివారం హైదరాబాద్‌లో జరిగిన 'రెట్రో' ప్రీరిలీజ్ వేడుకలో అఫీషియల్‌గా వెల్లడించారు. మేలోనే చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలిపారు.

రెట్రో గురించి ఆయన మాట్లాడుతూ "ఇది పూర్తిగా కార్తీక్ సుబ్బరాజ్ సినిమా. వినూత్నమైన రీతిలో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. కచ్చితంగా ఈ సినిమా ఈసారి అందర్నీ సంతృప్తి పరుస్తుందని నమ్ముతున్నా. నా సినిమాతో పాటుగా ఆ రోజే విడుదల కానున్న నాని 'హిట్ 3' చిత్రం కూడా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా' అన్నారు. ఆయన స్థాపించిన అగరం ఫౌండేషన్ గురించి మాట్లాడుతూ దీనిని ప్రారంభించడానికి చిరంజీవి బ్లడ్ బ్యాంక్ స్ఫూర్తి అని అన్నారు.వెంకీ అట్లూరి మాట్లాడుతూ "నా కాలేజ్ లైఫ్ లో సూర్య గారి సినిమా ఒక పాఠం లాంటిది. గజినీ సినిమా చూసి.. ఒక సినిమా ఇలా కూడా ఉంటుందా? ఒక నటుడు ఇంత కష్టపడతారా? అనుకున్నాను. నేను సినీ పరిశ్రమలోకి రావాలి అనుకుంటున్నప్పుడు చూసిన సినిమా అది. నాకెప్పుడూ ప్రత్యేకమైనదే. ఇక 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' అయితే.. అది సినిమా కాదు, అదొక టెక్స్ట్ బుక్. ప్రేమలో ఎలా పడాలో నేర్పింది, విఫలమైతే దాని నుంచి ఎలా బయటపడాలో నేర్పింది, క్రమశిక్షణ కూడా నేర్పింది.

సూర్య గారు ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఆయన ప్రతి సినిమా నుంచి ఏదోకటి నేర్చుకున్నాము. ఇప్పుడు రెట్రోతో వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ గారి మేకింగ్ కొత్తగా ఉంటుంది. ఇలాంటి ట్రైలర్ కట్ నేనెప్పుడూ చూడలేదు. సినిమా కూడా ఇదే స్థాయిలో ఉంటుందని భావిస్తున్నాను. సూర్య గారు, విజయ్ గారు బ్రదర్స్ లా ఉన్నారు. ఇద్దరూ మల్టీస్టారర్ చేస్తే బాగుంటుంది అనిపిస్తుంది. మే 1న విడుదలవుతున్న రెట్రో పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను" అన్నారు.

# టాప్ స్పాట్‌కు ఆర్సీబీ..

### ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలుపు

వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు స్వంత మైదానంలో తడబడింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది (%ణజ ఱం =జదీ%). ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆర్సీబీ ఆరు వికెట్ల తేడాతో గెలిపింది. కింగ్ కోహ్లి మరోసారి అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ విభాగాల్లో రాణించిన ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది.

టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడతూ బెంగళూరు బౌలర్లు చక్కగా బౌలింగ్ చేశారు. ముఖ్యంగా హాజెల్‌వుడ్,



భువనేశ్వర్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ చేసి పరుగులు రాకుండా కట్టడి చేశారు. ఢిల్లీ బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (41) టాప్ స్కోరర్. ఓపెనర్లు అభిషేక్ పోరెల్ (28), డుప్లెసిస్ (22) మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. చివర్లో స్టబ్స్ (34) కీలక పరుగుల చేశాడు. దీంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ మూడు వికెట్లు తీశాడు. హాజెల్‌వుడ్ రెండు వికెట్లు తీశాడు. యశ్ దయాల్, కృనాల్ పాండ్యా ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఢిల్లీ నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆర్సీబీ ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయింది. జాకబ్ (12), పడిక్కళ్ (0), పటిదార్ (6) త్వరత్వరగా వికెట్ కోల్పోవడంతో 26 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఆర్సీబీ కష్టాల్లో పడింది. అయితే విరాట్ కోహ్లి (61), కృనాల్ పాండ్యా (73 నాటౌట్) భారీ భాగస్వామ్యం నెలకొల్పడంతో ఆర్సీబీ విజయం సాధించింది. చివర్లో టిమ్ డేవిడ్ (19) కీలక పరుగులు చేశాడు. దీంతో ఆర్సీబీ 18.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

## హైదరాబాద్‌లో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం

హైదరాబాద్: నగరంలో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ బ్యాడ్మింటన్ గురు పుల్లెల గోపీచంద్ నగరంలో మూడో అకాడమీని ప్రారంభించాడు. ఇప్పటికే రెండు అకాడమీలతో ఎంతోమందిని తీర్చిదిద్దిన గోపీచంద్‌తో కలిసి కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తమ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో హై ఫెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది.ఇందులో ఆరు కోర్టులు, పూర్తిస్థాయి స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, సింథటిక్ ట్రాక్, కోచ్ డెవలప్‌మెంట్ కోర్సు సదుపాయం ఉన్నాయి. కార్యక్రమంలో అకాడమీ ట్రస్టీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, కోటక్ మహీంద్రా బ్యాంకు హోల్ టైం డైరెక్టర్ శాంతి ఏకాంబరం, కోటక్ గ్రూప్ ప్రెసిడెంట్ జైమిన్ భట్, సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో అకాడమీ నెలకొల్పాలన్న తన ప్రతిపాదనకు వెంటనే అంగీకరించినందుకకు కోటక్ మహీంద్రా బ్యాంకుకు గోపీచంద్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ అకాడమీ నుంచి మరికొందరు ప్రపంచ, ఒలింపిక్ చాంపియన్లు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించేందుకు అంతర్జాతీయ స్థాయి కోచ్‌లతోపాటు అధునాతిన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు అందిస్తున్నట్టు చెప్పాడు. శాంతి ఏకాంబరం మాట్లాడుతూ.. దేశం నుంచి ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించడం, క్రీడా మౌలిక సదుపాయాలను, మార్గాలను బలోపేతం చేయడంలో పుల్లెల గోపీచంద్‌తో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు.

# మరోసారి మురిసిన ముంబై





- **6 వికెట్ల తేడాతో బెంగళూరు, 54 పరుగులతో ముంబై విజయాలు**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: డబుల్ హెడర్‌లో భాగంగా లక్నోతో జరిగిన పోరులో ముంబై ఇండియన్స్ 54 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ముంబైకిది వరుసగా ఐదో విజయం. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ రికెల్టన్ (58), సూర్యకుమార్ యాదవ్ (54) అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. దీంతో ముంబై 200 పరుగుల మార్కును ఈజీగా దాటింది. లక్నో బౌలర్లలో మయాంక్ యాదవ్, ఆవేశ్ ఖాన్ చెరి రెండు వికెట్లతో పర్వాలేదనిపించారు. 216 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 161 పరుగులకే ఆలౌట్ అయి చతికిలపడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (34), ఆయుశ్ బదోని (35), పూరన్ (27), మిల్లర్ (24) సర్వశక్తులూ ఒడ్డినా లక్నో మాత్రం విజయానికి 54 పరుగుల దూరంలోనే నిలిచిపోయింది.

### రివేంజ్ తీర్చుకున్న ఆర్సీబీ

సొంత గడ్డపై ఎదురైన ఓటమికి ఆర్సీబీ బదులు తీర్చుకుంది. తమను సొంతగడ్డపై ఓడించిన డీసీకి ఆదివారం ఢిల్లీలో షాక్ ఇచ్చింది. ఇక రెండో మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఢిల్లీ క్యాపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీలో ఎవరూ పెద్దగా రాణించలేదు. దీంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ 3, హేజిల్‌వుడ్ 2, యశ్ దయాళ్, కృనాల్ పాండ్యా చెరో వికెట్ తీసుకున్నారు. 169 పరుగుల ఛేదనతో బరిలోకి దిగిన ఆర్సీబీకి ఆరంభంలో షాక్‌లు తగిలినా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా (73లి), ఓపెనర్ కోహ్లీ (51) విజయాన్ని అందించారు. డీసీ బౌలర్లలో అక్షర్ పటేల్ 2 వికెట్లతో ఓకే అనిపించినా, మిగతా బౌలర్లు ఎవరూ తనకి సహకరించలేదు. ఆర్సీబీ ఇంకా 9 బంతులు మిగిలుండగానే విజయబావుటా ఎగరేసింది. నేడు గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది.

# క్రికెటర్ల భద్రతకు 'వజ్ర సూపర్ షాట్'..

### డ్రోన్లను కూల్చేస్తుందిలా?

పహల్గామ్ ఉగ్రదాడి యావత్ భారతదేశం ఉలిక్కిపడింది. టెర్రరిస్ట్‌ల అటాక్‌తో అప్రమత్తమైన భారత సైన్యం పలు ప్రాంతాల్లో భద్రతను పెంచింది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కూడా కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్‌లో ఆటగాళ్ల భద్రత కోసం 'వజ్ర సూపర్ షాట్' అనే సరికొత్త అస్త్రాన్ని ఉపయోగిస్తోంది. దాంతో, మ్యాచ్ సమయంలో డ్రోన్ల ద్వారా గగనతల దాడుల్ని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇంతకూ ఈ పరికరం ఎలా పని చేస్తుందంటే..?

వజ్ర సూపర్ షాట్ అనేది ప్రత్యేకమైన యాంటీ డ్రోన్ పరికరం. డ్రోన్ దాడులను సమర్థంగా అడ్డుకునే ఈ అస్త్రాన్ని భారత్‌కే చెందిన 'బిగ్ బాంగ్ బూమ్ సొల్యూషన్స్' అనే ప్రైవేట్ కంపెనీ తయారు చేసింది. ఈ డివైజ్‌ను సులువుగా వెంట తీసుకెళ్లవచ్చు. దీని సాయంతో మైదానంలో డ్రోన్ దాడులను నివారించడం సాధ్యమేనంటున్నారు నిపుణులు. ఈ పరికరం నాలుగు కిలోమీటర్ల ఎత్తులో ఉన్న శత్రు డ్రోన్‌లను పసిగట్టగలదు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609